


## ఇందిరమ్మ గృహాలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త

పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నిర్మాణానికి ఇచ్చిన 5 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గృహాలను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి పట్టణంలోని పలు నూతన గృహాలను

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 17, నవంబర్ 2025 16 పేజీలు




# స్థానికంపై నేడు.. కీలక నిర్ణయం



- పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు కేటాయించేందుకు అధిష్టానం నిర్దేశం
- ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం
- పాత రిజర్వేషన్ల అంశాన్ని కేబినెట్ చర్చించే ఛాన్స్
- ప్రభుత్వ ఆదేశాలతో ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన ఎన్నికల సంఘం
- బోగస్ ఓట్ల తొలగింపుకు కొనసాగుతున్న సర్ కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వము సన్నద్ధమవుతుంది. అక్టోబర్లో నోటిఫికేషన్ విడుదల చేసింది ఎన్నికల సంఘం. నామినేషన్లను సైతం స్వీకరించేందుకు సిద్ధమయ్యా. ఈ క్రమంలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయగా విచారణ జరిపిన కోర్టు ఈనెల 24 కు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ మాత్రం పార్టీ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపేందుకు సమాయత్త మవుతుంది. ఈ మేరకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాకుండా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో పార్టీలో జోష్ పెరిగింది.

2వ పేజీలో...



2వ పేజీలో...

# ప్రజల ఆశీర్వాదం.. ప్రజా ప్రభుత్వానికే..

### మంత్రి పొంగులేటి

**ఇల్లందు టౌన్, నవంబర్ 16 , ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదం పూర్తిగా ప్రజా ప్రభుత్వానికే ఉందని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలా భావించి ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఇల్లందు పట్టణంలో ఆయన చేపట్టిన కార్యక్రమాల్లో ముఖ్యమైనవి: రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనసత్యనారాయణపురం నెం.2 బస్తి, ఎన్జీవోఎస్ కాలనీలో వంతెనలు, ఆర్!!ఆర్ కాలనీలో సీసీ రోడ్లు, జంక్షన్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వ కేంద్రం, రక్తదాన శిబిరం ప్రారంభంప్రభుత్వ ఆస్పత్రి సేవలు అత్యుత్తమంగా ఉన్నాయని కొనియాడిన మంత్రి, గిరిజన పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని వైద్య బృందాన్ని ఆదేశించారు. ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, వెయిటింగ్ హాల్ షెడ్, అంబులెన్స్!కు ఆదేశాలుఐటీడీఏ పీవో రాహుల్!!కు 15 రోజుల్లో పనుల



2వ పేజీలో...



# సుకుమాలో.. ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు మృతి

**చర్ల,నవంబర్ 16,( ప్రభాతవార్త)**

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని కరిగుండం అటవి ప్రాంతంలో శనివారం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందారు. బెజ్జి చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలో కరిగుండం అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉనికి ఉన్నట్లు తెలుసుకున్న డిఆర్జి సిఆర్ పిఎఫ్ బలగాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా మావోయిస్టులు తారసపడంతో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో మాద్వి దేవా జనమిలీషియా కమాండర్ స్నిపర్ స్పెషలీస్టు ఏరియా

## స్థానికంపై నేడు కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే జోష్ తో స్థానిక సమరంలోకి దూకాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. అందుకే పార్టీ అధిష్ఠానం వద్ద అనుమతి తీసుకొని పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమయ్యారు. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లడంతో పాటు బీసీలకు మాత్రం 42!! సీట్లు పార్టీ పరంగా కేటాయించి బీసీ వర్గాల నుండి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా కాంగ్రెస్ పావులు కదుపుతుంది. నేడు జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కూలంకషంగా చర్చించి మంత్రులందరి అభిప్రాయాలను సేకరించి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఏమి జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరుగుతుంది. ప్రధానంగా ఈ సమావేశంలో స్థానిక సంస్థలు ఎన్నికలపై చర్చించనున్నట్లు సమాచారం. స్థానిక సమరానికి సిద్ధం కావాలని రాష్ట్ర నాయకత్వానికి ఢిల్లీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రాష్ట్ర క్యాబినెట్లో పూర్తిస్థాయిలో చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వము జారీ చేసిన జీవో 9 అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. హైకోర్టులో కేసు విచారణ ఉండగా నిర్ణయం తీసుకోమని సుప్రీంకోర్టు ప్రభుత్వము దాఖలు చేసిన పిటిషన్ను తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై పలువురు వేసిన మరో కే సును హైకోర్టు విచారణ చేపట్టింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 24 కు వాయిదా వేశారు. పాత రిజర్వేషన్ల ప్రకారము ఎన్నికలకు వెళ్లాలని ఒక ఆలోచన చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. మరోవైపు పార్టీ తరపున 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని యోచిస్తున్నారు. నేడు ఈ విషయమై స్పష్టత రానుంది. కాగా క్యాబినెట్ సమావేశము కానున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలు కోర్టు కేసు పూర్వాపరాలు ప్రస్తుత స్థితిని వివరిస్తూ పూర్తిస్థాయి నోట్ను రూపొందించాల్సిందిగా పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖను చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. దీంతో ప్రభుత్వము స్థానిక సమరానికి సన్నద్ధమవుతుందని పార్టీ శ్రేణులకు సంకేతాలు వచ్చాయి. గ్రామాల్లో మరోసారి ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు అన్న విషయమై తదుపరి విచారణ జరిగే ఈనెల 24 లోగా సమాచారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వము నిర్ణయం తీసుకోక తప్పడం లేదు. కేబినెట్ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకున్న వెంటనే ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉన్నట్లు 18న కోర్టుకు పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి కేసు కోర్టులో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఆ తర్వాత ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి రావలసిన 3000 కోట్ల నిధులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ముందుగా నిధులు సాధించుకునేందుకు కోర్టు కేసు నుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీల పదవీ కాలము ముగిసింది. ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. పదవీకాలం ముగిసి 21 నెలలు దాటినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు విడుదల కాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సమాయత్తమవుతుంది. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉంది. కేబినెట్ లో స్థానికంపై కీలక నిర్ణయం తీసుకోగానే ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రక్రియను ప్రారంభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాల కోసం ఎన్నికల సంఘం ఎదురుచూస్తుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలుపు నేపద్యంలో రెట్టింపు ఉత్సాహంతో స్థానిక సమరానికి సిద్ధం కావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించిన నేపథ్యంలో గ్రామాల్లో సైతం ఎన్నికలు జరుగుతాయని ఆలోచనలు పార్టీ శ్రేణులు ఉన్నారు. సమస్యాత్మక గ్రామాలను ఎంపిక చేసి ప్రత్యేక చర్యలను చేపట్టారు. సమస్యాత్మక, అతి సమస్యత్మక గ్రామాల్లో సైతం అదనపు బలగాలను ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ కూడా సిద్ధమైంది. హైకోర్టు స్టే కారణంగా ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసి ప్రకటించారు.



## భక్తజనంతో మురిసిన కాళేశ్వరం

### ఆలయ ప్రాంగణమంతా భక్తులమయం

### అభిషేక పూజలకు బారులు తీరిన భక్తులు

### ఆలయానికి లభించిన ఆదాయం రూ.4,40,000

మహాదేవపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి వారి ఆలయం భక్తజనంతో మురిసిపోయింది. ఆదివారం ఉదయం నుండి భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి గోదావరి మాతకు దీపాలు వదిలారు. అనంతరం స్వామివారి



ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవి(పార్వతి మాత) అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి దీపారాధనలు చేశారు. ముగ్గులు వేసి లక్ష వత్తులు వెలిగించారు. ఆదివారం సెలవు కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయి సందడిగా కనిపించింది. ఆలయంలోని వివిధ పూజలు లడ్డు ప్రసాదాల ద్వారా ఆలయానికి రూ 4,40,000 / ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. నేడు కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా కాళేశ్వరం దేవస్థానంలో మొదటిసారిగా ఆలయ అధికారులు నిర్వహిస్తున్న నందీశ్వరునికి అభిషేకం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అధికారులు తెలిపారు. నందీశ్వర అభిషేకం పూజలో పాల్గొనే భక్తులకు జాతకంలో తెలియని దోషాలు, దీర్ఘకాలికంగా పట్టిపీడిస్తున్న బాధలన్నీ త్రయోదశి రోజున ప్రదోషకాలంలో జరిగే నందీశ్వర అభిషేకం వలన తొలగిపోతాయని ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ తెలిపారు.

## ప్రజల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికే

(మొదటి పేజీ తరువాయి..)

పురోగతి కనిపించాలని మంత్రి ఆదేశించారు. నూతన 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీఅర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మంత్రి అందజేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నందునే ప్రజల మన్ననలు లభిస్తున్నాయని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే దానికి నిదర్శనమని మంత్రి గుర్తుచేశారు. ఇల్లందు అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అధిక నిధులు కేటాయిస్తూ పనులకు శ్రీకారం చుట్టుతున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, ఆర్డీవో మధు, డీఎస్పీ చంద్రభాను, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, డీసీహెచ్ఎస్ రవిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సుకుమాలో ఎన్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

కమిటీ సభ్యుడు పొడియం గంగి సిఎన్ ఎం కమాండర్ సోడి గంగి కిష్టారం ఏరియా కమిటి సభ్యుడు మృతిచెందారు.మృతులు ఒక్కొక్కరిపై 5 లక్షల రివార్డు సుకుమా ఎస్పీ కిరణ్ చావాన్ తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ అనంతరం బస్తర్ రేంజి ఐజి పి.సుందర్ రాజ్ మాట్లాడుతూ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వం కల్పించే పునరావాస విధానాన్ని స్వీకరించడం తప్ప వేరే మార్గం లేదని అన్నారు.

## నిడిగొండ త్రికూటాలయంలో ఘనంగా కార్తీకదీపాలు

రఘునాథపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త :



రఘునాథ పల్లి మండలంలోని నిడిగొండలోని త్రికూటాలయంలో ఆదివారం కార్తీకమాస దిపోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా త్రికూటాలయానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్తీకదీపాలను వెలిగించారు. దీంతో మహిళలు వెలిగించిన దీపాల కాంతుల్లో త్రికూటాలయం కాంతులీనింది. అనంతరం భక్తులు శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.

# విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి

### రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

నవంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండలోని విజయ డెయిరీని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ డెయిరీని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ లో ప్రస్తుతం



వినియోగిస్తున్న మిషనరీని మంత్రి పరిశీలించారు. మిషనరీ గురించి వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. డెయిరీలోని ల్యాబోరేటరీ, కోల్డ్ రూమ్, మిల్క్ ప్యాకింగ్ విభాగం, ప్రాసెసింగ్ యూనిట్, తదితర విభాగాలను మంత్రి పరిశీలించారు. ఈ డెయిరీని 1969లో ప్రారంభించారని, 15వేల లీటర్ల సామర్థంతో డెయిరీ నడుస్తుందని, డెయిరీ ని ఆధునిక టెక్నాలజీతో ఒక లక్ష సామర్థంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, అధికారులు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రథమ ప్రాధాన్యం కింద డెయిరీని అభివృద్ధి చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డెయిరీ అభివృద్ధి విషయమై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) సమర్పించాలని కలెక్టర్ను సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పాల ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా సేవలు చరిత్రలో చెరగనివి



కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:
భగవాన్ బిర్సా ముండా 150 వ,జయం తిని పురస్కరించుకొని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఆదివారం నిర్వహించిన గిరిజన గౌరవ



దినోత్సవ మహా శోభాయా త్రలో టిఎసి హైదరాబాద్ సభ్యులు,గిరిజ న మోర్చా రాష్ట్ర నాయకులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు పాల్గొన్నారు.కేంద్ర మహిళా భివృద్ధి,శిశు సంక్షేమ శాఖ సహాయ మం త్రి సావిత్రి ఠాకూర్,బిజెపి రాష్ట్ర అధ్యక్షు లు నరవరాజు రామచందర్ రావు,ఎమ్మె ల్సీ అంజిరెడ్డి,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు,ఖైరతాబాద్ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు రామ చంద్ర రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వీరేందర్ గౌడ్,గౌతమ్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పరెడ్డి,కృష్ణ మోహన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాష్ట్ర పదాధికారులు,ఆదివాసి గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొ ని భగవాన్ బిర్సా ముండా సేవలను కొని యాడారు.ఈ సందర్భంగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి ఆగడాలకు అరికడుతూ ఆదివాసి గిరిజ నుల హక్కుల కోసం భగవాన్ బిర్సా ముం డా చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త స్ఫూర్తిని నింపింది అన్నారు.అతి చిన్న వయసులోనే జాతి కోసం ప్రాణాలర్పించిన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చరిత్ర మరచిన వీరుల నిజమైన చరిత్రను వెలికితీసి వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి గిరిజన సమా జం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు.

## బీఆర్‌పి నుండి బుర్రి సాగర్ సస్పెండ్

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త
బహుజన రాజ్యాధికార పార్టీ నుండి బుర్రిసాగర్‌ను తొలగించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆర్పిఐ పార్టీలో పనిచేస్తున్న నాతో ఉన్న నాయకత్వానికి మాయమాటలు చెప్పి మాతో కొత్త పార్టీ పెడదామని లేనిపోని ఆపోహలు కల్పించి నాతో బహుజన్ రాజ్యాధికార పార్టీ నా ద్వారా స్థాపింపజేసి ఆ సభలో నన్ను మెజార్టీ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎన్నుకు న్నారని, కానీ రాష్ట్ర కమిటీ మెజార్టీ అభిప్రాయాలను ధిక్కరిస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న బుర్రి సాగర్ వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని భావించిన రాష్ట్ర కమిటీ మెజార్టీ నాయకత్వం బుర్రి సాగర్ ను పార్టీ నుండి తొలగించడం జరిగిందని ఇట్టి విషయాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఉద్యమకారులు గమనించాలని వారు పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, నవంబర్ 16, ప్రభాతవార్త
శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సోదరుడు దొంతి రామ్ రెడ్డి నళిని రెడ్డి దంపతుల కుమార్తె సాహితి రెడ్డి అనిరుద్ రెడ్డిల వివాహ వేడుకకి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ నర్సంపేట మార్కెట్ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి

## నేడు కామేపల్లి పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల

కామేపల్లి,నవంబర్ 16 ప్రభాతవార్త:
కామేపల్లి పెద్ద చెరువులో పెంపకం నిమి త్తం చేప పిల్లలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ఉదయం 8 గంటలకు విడుదల చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మత్స్య సహకార సొసైటీలకు ఉచితంగా చేప పిల్లలను అందజేస్తున్న ట్లు తెలిపారు.చేప పిల్లల పంపిణీ కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే కనకయ్య ప్రారంభిస్తారని తెలిపారు.వివిధ చిన్న చెరువులకు కామేపల్లి మండల కార్యాలయం వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ ప్రజాప్రతిని ధులు,మాజీ ప్రజాప్రతినిధులు,అనుబం ధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయ న కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశానికి హాజరైన నాయకులు



తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త
మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామపంచాయితీలో లబ్దిదారులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆదివారం తల్లాడ



మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో లబ్దిదారులను ఆశీర్వదించగా నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు, కెవిఎం కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, తాళ్ళూరి వేలాద్రి, దీవెల కృష్ణయ్య, దీవెల బాబు, మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, జక్కంపూడి రమేష్, జెకెనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ కవిత కుర్నవల్లి రాక

తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త
టీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు షేక్ హుస్సేన్ కుర్నవల్లిలో ఇటీవల గాయపడగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవిత సోమవారం పరామర్శించనున్నారు. కవితకు హుస్సేన్ ప్రధాన అనుచరుడు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన

తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త
తల్లాడ పంచాయితీ పరిధిలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు వనంలో సందడి చేశారు. ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాసరావు, సీహెచ్. రాధాకృష్ణ, కె. కాశేశ్వరరావు, ఎం. నాగేశ్వరరావు, సీహెచ్. నాగరాజు, కె. వేలాద్రి, ప్రసాద్ పాల్గొన్నారు.

సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, ఏజిపి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, రావుల తిరుపతి రెడ్డి, షైక్ షబ్బీర్, మహమ్మద్ అన్వర్, రావుల మధుకర్ రెడ్డి, ఇదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కారేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త
సింగరేణి మండలం సూర్య తండా గ్రామపంచాయతీ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు దాడి చేసి 23,500 నగదు మూడు సెల్ ఫోన్లు బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సూర్యా తండా సమీపంలో పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందడంతో కారేపల్లి ఎస్ఐ గోపి సిబ్బంది తో కలసి పేకాట స్థావరంపై దాడిచేశారు. పేకాట ఆడుతున్న వారినుంచి రూ.23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అయ్యప్ప హోమగుండం, పడిపూజ విజయవంతం

కామేపల్లి,నవంబర్ 16 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ, హోమగుండం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పిప్పళ్ళ శ్రీను గురు స్వామి,యర్రబోయిన ప్రభాకర్ గురు స్వామి, కొమ్ము రామారావు గురుస్వామి లు ఆది వారం కృతజ్ఞతలు తెలిపారు.హోమగుం డం,పడిపూజ కార్యక్రమానికి సహకరించి న దాతలకు,విజయవంతం చేసిన దీక్ష స్వాములకు,భక్తులకు వారు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తుల పరిశీలనలో జాప్యంచేయవద్దు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



కారేపల్లి,నవంబర్16, ప్రభాతవార్త:
ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ రైతులు దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా లకు సంబంధించి పరిశీలించడంలో ఆలస్యం చేయవద్దని రెవెన్యూ శాఖ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.సాదా బైనామా, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను ఆయన పరిశీలించారు.భూమి పట్టాల కోసం రైతులు సమర్పించిన దరఖాస్తులను త్వరితగతిపరిశీలించి,డాక్యుమెంట్స్ ను బట్టి



ఆమోదించాలని ఆదేశించారు. రైతులకు సేవలు అందించడంలో ఎక్కడ రాజీ పడకుండా సకాలంలోనే సమస్యలను పరిష్కరించాలని,ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్,ఆర్ఐ శుభకామేశ్వరదేవి,సీనియర్ అసిస్టెంట్ పాషా,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం ఏర్పాటు అభినందనీయం

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**భద్రాచలం ప్రభాతవార్త :** ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన



మ్యూజియం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు చూపరులకు కనువిందు విద్యుత్ కాంతులతో ప్రతిభంభించేలా విద్యుత్ కాంతులతో అందంగా కనపడుతుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులాల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు మరియు లింగమార్పిడి సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాత్రి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనము చేసుకొని కాసేపు సెద తీరడానికి ఐటీడీఏ ప్రాంగణంలోని హౌసింగ్ గెస్ట్ హౌస్ కు వెళుతున్న క్రమంలో విద్యుత్ కాంతులతో వెలుగొందుతున్న ట్రైబల్ మ్యూజియంను ఆయన బయట నుండి చూశారు. సమయాభావం వలన మ్యూజియమును సందర్శించ లేకపోయానని ఈసారి



తప్పకుండా తన కుటుంబ సభ్యులతో వచ్చి మ్యూజియం సందర్శిస్తానని అన్నారు. అనంతరం హౌసింగ్ గెస్ట్ హౌస్ లో ఐటీడీఏ పీవో మరియు యూనిటీ అధికారులతో కలిసి ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు అందించే విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే విద్య వైద్యం వ్యవసాయం పట్ల తగు జగ్రత్తలు తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గిరిజనులకు అందించి వారు ఆర్థిక అభివృద్ధి చెందేలా చూడాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంత్రికు గిరిజన గిరిజన మ్యూజియమునకు సంబంధించిన మెమొంటోను అందించి ఈ మ్యూజియం కు పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఉత్తమ మ్యూజియంగా అవార్డు తీసుకోవడం జరిగిందని, పర్యాటకులను ఆకర్షించడానికి మ్యూజియంను ఇంకా కొన్ని హంగులతో అధునాతన సౌకర్యాలతో మెరుగుపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రికు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి సి ఆర్ టి ఐ డైరెక్టర్ సముద్వాల, అసిస్టెంట్ డైరెక్టర్ పివి పద్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** భద్రాచలం రాధా హాస్పిటల్ ఆధ్వర్యంలో లక్ష్మీ మ్మనగరం లోగల కిడ్స్ క్యాప్టివేషన్ స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం విజయవంతమైంది. శిబిరానికి ముఖ్య అతిధిగా భద్రాచలం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ విచ్చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏజన్సీ లోని గ్రామం లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి ముందుకు విచ్చేసిన రాధ హాస్పిటల్ వ్యవస్థాపకులు అబ్రహం, రాధ మంజరిలను అభినందించారు. మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏజాన్సీ గ్రామాలలో నిర్వహించి ప్రజలకు సేవ చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకురాలు డా. అలీనా శాంతి,




మేనేజింగ్ డైరెక్టర్ డా.రాజేష్, డా.సాయి మోహన్ యాదవ్ లు ఈ ఉచిత వైద్య శిబిరం లో 300 మందికి పైగా ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# విజయవంతమైన అఖిల భారత యాదవ మహాసభ వన సమారాధన

**బూర్గంపహాడ్ ,నవంబర్17, ప్రభాతవార్త:**



బూర్గం పహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న యాదవుల ఐక్యత సామాజిక చైతన్యం కోసం ఏర్పాటుచేసిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం ఆదివారం మండల పరిధిలోని పుష్కర వనంలో ఘనంగా నిర్వహించారు. మండల కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గల్లా నాగభూషయ్యయాదవ్, బూరం శ్రీనివాసరావు యాదవ్ ఇలా అధ్యక్షతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు యాదవ్, గోకుల కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ సీతారాములు యాదవ్, యాదవ హక్కుల జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కౌడగాని పరమేష్ యాదవ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య యాదవ్, ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు మేకలపల్లి బాబు యాదవ్, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ యువజన జిల్లా అధ్యక్షులు చెప్పారు సింహాద్రి యాదవ్, తారపాక శ్రీకృష్ణ మందిర్ అధ్యక్షులు జోనేబోయిన రామారావు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన అధ్యక్షులు గొడపర్తి రాంబాబు యాదవ్ లు హాజరయ్యారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. మండలంలో తొలిసారి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషమని అన్నారు. యాదవుల ఐక్యత సామాజిక చైతన్యం కోసం ఏర్పాటుచేసిన ఈ వన సమారాధన అన్ని గ్రామాల కన్వీనర్లు కన్వీనర్ల సహకారంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమారాధన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కొనసాగే విధంగా రాజకీయాలకు అతీతంగా యాదవులంతా ఐక్యంగా విజయవంతం చేయాలని




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, అఖిల భారత యాదవ సభ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి పుల్లారావు యాదవ్, యాదవ సంఘం నాయకులు గోసు రామారావు, లింగరాజు, మార్తి శ్రీనివాసరావు యాదవ్, లింగయ్య యాదవ్, మట్టపల్లి సాగర్ యాదవ్, పృథ్వి యాదవ్, దేవేందర్ యాదవ్, మల్లు బాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్ష కార్యదర్శులు చేతుల పెదవీర్రాజు యాదవ్, దేగల ధర్మయ్య యాదవ్, మండల కోఆర్డినేష్ కమిటీ సభ్యులు నరసింహారావు యాదవ్,చేతుల వీర్రాజు, బుస్కాని నరేష్ యాదవ్, జక్కుల రాంబాబు యాదవ్, శీలం బ్రదర్స్ యాదవ్, చంద్రసేన యాదవ్, బొడ్డు నాగరాజు యాదవ్, పాండు యాదవ్, రాధాకృష్ణ యాదవ్, పాండవులు దర్గయ్య యాదవ్, చేతుల వాసు యాదవ్, వీరబోయిన సంజీవరావు యాదవ్, చుక్క నరేష్ యాదవ్ ఉపేందర్ యాదవ్, తాటికాయల సతీష్ యాదవ్, పిడుగువంశీ యాదవ్, పిడుగు కొండలరావు యాదవ్ వెంకట రామారావు యాదవ్, బండారి సత్యనారాయణ యాదవ్, మల్లేపూడి గణేష్ యాదవ్, చల్లా రంజిత్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, బూరం మల్లేష్ యాదవ్, బండారు మహేష్ యాదవ్, చేతుల ఆనంద్ యాదవ్, శ్రీనివాసరావు యాదవ్ కందుల రాము యాదవ్, నరసింహారావు యాదవ్, రమేష్ యాదవ్, రాజు యాదవ్ శ్రీరామ్ యాదవ్ ,మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మహిళలు గ్రామ పెద్దలు, యువతీ యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఆశ్రమ విద్యార్థిని

**చర్ల,నవంబర్ 16,( ప్రభాతవార్త ):**

చర్ల మండలంలోని పెదముడిసిలేరు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి డిస్కస్ త్రో పోటీలకు ఎంపికైంది.అండర్ 14 విభాగంలో డివిజన్ జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి డిస్కర్ త్రో విభాగంలో రెండవ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.డిసెంబర్ 28 న మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పలువురు అధికారులు అభినందించారు.




# సిపిఎం పోరాటాల ఫలితంగా రోడ్లు మరమ్మత్తు

**- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి..**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:** భద్రాచలం నుండి వెంకటాపురం వరకు



ఇసుక లారీల వల్ల దెబ్బతిన్న ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు కు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా నిర్వహించిన పోరాటం ఫలితంగా రోడ్లు మరమ్మత్తు కార్యక్రమం ఆర్ అండ్ బి శాఖ చేపట్టిందని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు నాయకత్వంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీ మ్మ నగరం నుండి భద్రాచలం వరకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టి సబ్ కలెక్టర్కు రిప్రజెంటేషన్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. లక్ష్మీ మ్మనగరం ములకలపాడు సెంటర్ చర్ల మండల కేంద్రం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నందు దపదపాలుగా రాస్తారోకోలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని సంఘాలను అన్ని పార్టీలను కలుపుకుపోయే విధంగా నియోజకవర్గం కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేసిందని అన్నారు. గత నెల 22వ తేదీన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, ములుగు జిల్లా నాయకులు సూడి కృష్ణారెడ్డి జిల్లా బృందం రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని వివరించడం జరిగిందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. సిపిఎం కృషి ఫలితంగా నేడు ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్లు మరమ్మత్తులు చేపట్టడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తోందని భవిష్యత్తులో రోడ్లు దెబ్బతినకుండా ప్రత్యేక కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు..




# గిరి దర్బార్ కు అధికారుల సకాలంలో హాజరు కావాలి

**- ఐటీడీఏ పీవోబి. రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# గ్రంథాలయాల వినియోగం భవిష్యత్ తరాలకు పునాది

**- విద్యార్థుల సృజనాత్మకత వెలికితీత చిత్రలేఖన పోటీలు**

**- గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 16 ప్రభాతవార్త:





బాల్యం నుండి భావితరాల వరకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం భవిష్యత్ తరాలకు పునాది అని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మూడవరోజు చిత్రలేఖనము నిర్వహించారు. విద్యార్థినిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకుగాను వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీని నిర్వహించడం జరిగినది ఈ చిత్రలేఖన పోటీకి ముఖ్య అతిథి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు చైర్మన్ మాట్లాడుతూ... ఆధునిక సమాజంలో నేడు ఇంటర్నెట్లు సెల్ ఫోన్లు తో బిజీగా ఉన్న నేటి రోజులలో విద్యార్థులు గ్రంథాలయపైన మక్కువచూపడం ఎంతో ఆనందంగా ఉందని బాల్యతరం నుండి భావితరాల వరకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం భవిష్యత్ తరాలకు పునాది అని ఈ వారం రోజులు పాటు జరిగే కార్యక్రమంలో పిల్లలు పాల్గొని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకుగాను ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలు పిల్లలను పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో సుమారు 200 పైగా విద్యార్థిని విద్యార్థులు వివిధ స్కూల నుంచి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆంథోనీ ప్రభాకర్ డ్రాయింగ్ టీచర్ అక్షయ్ స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థులు చిత్రించిన చిత్రపటాలను పర్యవేక్షణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురులు జీ .మణి మృదుల మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారు ఇచ్చు ప్రోత్సాహాన్ని బట్టి ఈరోజు కార్యక్రమాల్లో పాల్గొనడానికి విద్యార్థుల ముందుకు వచ్చారని వారికి మా గ్రంధాలను తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు మధుబాబు రుక్మిణి జి సబిత ఇన్చార్జి అడ్మినిస్ట్రేషన్ జిహెచ్ఎం స్కూల్ చుంచుపల్లి, జి రమాదేవి ఇన్చార్జి హెచ్ఎం జిహెచ్ఎం బాబు క్యాంప్ హై స్కూల్ చుంచుపల్లి మండల్ తోపాటు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్తీక వన సమారాధనలో ఎస్కేటి లక్కీ డ్రా

**- విజేతలకు వెండి బహుమతులు...**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు లో ఆదివారం జరిగిన కార్తీక మాస వనసమారాధన కార్యక్రమంలో భాగంగా ఎస్కేటి గ్రూప్స్ ఎస్కేటి కన్స్ట్రక్షన్ , ఎస్కేటి గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమంలో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం లో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్కేటి గ్రూప్స్ ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు, ఎస్కేటి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# ప్రమాద బీమా పథకంలో దేశానికి ఆదర్శం సింగరేణి

**- సింగరేణి బాటలో పలు రాష్ట్రాల్లో ప్రమాద బీమా పథకం అమలు**

**- ప్రమాధ బీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్**

కొత్తగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికి ఆదర్శప్రాయం అయిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదం లో మృతిచెందిన కొత్తగూడెం ఏరియాకు కు చెందిన మహమ్మద్ అబ్దుల్ అజీమ్ సతీమణికి కోటి రూపాయలు, బట్టు రాజేశ్వర రావు సతీమణికి రూ. 40 లక్షల ప్రమాధ బీమా చెక్కులను ఆదివారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్య అతిధిగా హాజరై అందించారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాదమే పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ సింగరేణి ముందడుగే కారణమన్నారు.ఉద్యోగులు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగం మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకులో వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా సుమారు 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఎస్.బి.ఐ. రీజనల్ వే ం నే జ ర్ సత్యనారాయణ ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సీఎస్ఆర్ కార్యక్రమం కింద మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, త్రిపుర సహకారంతో కొత్తగూడెం ఏరియాలో ప్రాజెక్ట్ ప్రభావిత మహిళలకు తేనెటీగల పెంపకం లో సమగ్ర శిక్షణ ఇచ్చి తేనెటీగల బాక్స్ లను, వాటికీ సంబంధించిన కిట్లను ఇచ్చిన మహిళలు తొలిసారిగా సేకరించిన తేనెను సిఎండి బాలరాం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు... సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు అందులో భాగముగా తేనెటీగల ను పంపిణీ చేశామని, సహజసిద్ధం గా తయారైన నాణ్యమైన తేనెను మంచిగా మార్కెటింగ్ చేసి మహిళలు ఆర్థికం గా ఎదగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్) ఆర్సీ ఏజేఎం మురళీధర్, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) ఆసిస్టంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కార్పొరేట్ ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిథ్య సంఘ (ఐఎన్టియూసి) ఎస్.పితాంబర రావు సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, తేనెటీగల పెంపకం దారులు సింగరేణి అదికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నేషనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లాకు పతకాలు...

కొత్తగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త:






ఈనెల12 నుండి 16 తేదీ వరకు ఢెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ అటవీ క్రీడలు (నేషనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్ - 2025) పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అటవీ శాఖ సిబ్బంది ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఈ క్రీడా సమారోహంలో వివిధ విభాగాలలో కోటేశ్వరరావు (ఫారెస్ట్ డివిషనల్ ఆఫీసర్, కొత్తగూడెం) 40 కిమీ సైక్లింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఖాజబీ (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్) 21 కిమీ మారథాన్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. వి. సాంబయ్య (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్) హ్యామర్ త్రో విభాగంలో కాంస్య పతకం సాధించి జిల్లా, శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ఖమ్మం-భద్రాద్రి అటవీ వర్గం నుండి పాల్గొన్న ఈ ముగ్గురు అధికారుల విశిష్ట ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణం. అటవీ శాఖలో సేవలతో పాటు క్రీడా రంగంలోనూ మేటి ప్రతిభ చూపుతున్న అందరికీ శాఖ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

# ఘనంగా రెడ్డి సంక్షేమ సంఘం వనమహోత్సవం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:



భద్రాద్రి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వనమహోత్సవం హేమచంద్రపురంలోని పాపారావు మామిడి తోటలో జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రెడ్డి సంఘం పెద్దలు గౌరవ అధ్యక్షులు లెల్ల వెంకట్ రెడ్డి, గౌరవ సలహాదారు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎర్రమల శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ కాసాని శ్రీనివాస్ రెడ్డి సంఘం నాయకులు మన్నెం జవహర్ రెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డెం తులసి రెడ్డి, అన్నపురెడ్డి సుందర్ రెడ్డి, ముప్పాని సోమిరెడ్డి, రామ్ రెడ్డి నరేందర్ రెడ్డి, విప్లవ రెడ్డి, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**





మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కార్తీకమాస వన సమారాధన సందర్భంగా ఆదివారం పాల్వంచ మున్నూరు కాపు సంక్షేమ సంఘం,భద్రాచలం డివిజన్ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని,వారు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, ముందుండాలన్నారు. మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి అభిప్రాయ బేధాలు లేకుండా కుల సభ్యుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్తీక వన సమారాధన ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గాయపడిన దంపతులకు ఆర్థిక సాయం...

**పాల్వంచ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీనివాస బంజారి కాలనీ నివాసులైన దినసరి పనిచేసుకునే రఘునందన్, అతని భార్య నాగమణి రోడ్డుపై టూ వీలర్ చిన్న బండి మీద వస్తుంటే, ఆటో అతను రాంగ్ సైడ్ లో వచ్చి ఢీకొట్టాడు. దాంతో బండిమీద ఉన్న ఆమెకు ఆమె భర్తకు తీవ్ర గాయాలు అయినాయి. ఆమెకు రెండు చేతులు విరిగాయి. తల పగిలింది. వీటికి ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. జయ భారతి ఆస్పటల్ భద్రాచలంలో ఆపరేషన్ వరకు మాత్రం ఫ్రీగా చేస్తాము, మెడిసిన్ టెస్ట్ లు బయట ఖర్చులు ఏవైనా మాకు సంబంధం లేదని, సుమారుగా ఒక 25 వేల రూపాయలు వరకు అవ్వచ్చు అని తెలియజేశారు. ఆ 25 రూపాయలు నిమిత్తం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ దగ్గరికి వచ్చి సహాయం చేయమని అడగగా తన మిత్రులు అందరూ కలిసి రూ. 15 వేల రెండు వందల రూపాయలు తక్షణ సహాయం కింద ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, కొల్లు రాము, ధారా నగేష్, పాల్గొన్నారు.

# ఓపెన్ తరగతులు ప్రారంభం...

**లక్ష్మీ మ్రదేవిపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం ఈనెల 16వ తారీకు నుండి విద్యార్థిని విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ, కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు కళాశాల వసతులు గురించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ యూజీ పరీక్షల విధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# జిల్లా వ్యాప్తంగా కార్తీక వనసమారాధనలు...

**- పాల్గొన్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర..**

**పాల్వంచ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, పాల్వంచ పట్టణాల్లో జరిగిన మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమాలకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఇల్లందు పట్టణ శివారు మామిడి తోటలో జరిగిన వనభోజన కార్యక్రమానికి హాజరై అక్కడికి విచ్చేసిన మున్నూరు కాపు కుల బాంధవులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం వద్ద ఏర్పాటు చేసిన వన సమారాధనకు హాజరై అక్కడి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ వద్దిరాజును స్థానిక మున్నూరు కాపు ప్రముఖులు గజమాల, శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ రవిచంద్ర తోపాటు పలువురు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.




# ఆలయంలో కార్తీక దీపోత్సవం...

**పాల్వంచ టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



స్థానిక నవభారత్, స్పాంజ్ ఐరన్ కాలనీ లో ఉన్న శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం ద్వాదశీ రోజున కోటి దీపోత్సవం కార్యాక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సర్వ దేవభట్ల ఆంజనేయ శర్మ భక్తులచే కారక్రమం నిర్వహించారు. అలాగే కార్తీక మాసం లో స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కూడా నిర్వహించటం జరుగుతుందని తెలియచేశారు. ప్రతీ సోమవారం సాయంత్రం భక్తులకు ఆలయ ప్రాంగణం లో అన్న ప్రసాద వితరణ కూడా జరుపుతున్నట్లు తెలియ చేశారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

**- ముగిసిన కొల్లి ఫౌండేషన్ ఉచిత టైలరింగ్ శిక్షణ...**

**లక్ష్మీ మ్రదేవిపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:**



మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పన చౌదరి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ మ్రదేవిపల్లి మండలంలోని రేగళ్లలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు... మారుమూల గిరిజన ప్రాంతాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక స్వలంబన దిశగా పయనించేందుకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుందన్నారు శిక్షణను పూర్తి చేసిన మహిళలందరికీ కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి చేతులమీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ ముత్యం, జిల్లా కోఆర్డినేటర్ రూప్లానాయక్, మహిళలు తదితరులు



# తెలంగాణ జాగృతి జనం బాట

- నేడు జమలాపురంకు ఎమ్మెల్సీ కవి

**మధిర నవంబర్ 16 ప్రభాతవార్త :**

తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం జమలాపురం కు రానున్నారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టనున్న ఈ కార్యక్రమానికి జమలాపురం వేదిక కానున్నది. ఆమె పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో సికింద్రాబాద్ నుండి మధిరకు చేరుకున్నారు. మధిరలో స్థానికంగా ఉన్న ఒక ప్రైవేటు అతిథిగృహంలో ఆమె బస చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ..ఎర్రుపాలెం మండలం జమలాపురంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు. అక్కడ నుండి మధిరకు చేరుకుంటారు. మధిర నుండి సత్తుపల్లి నియోజకవర్గం లో పర్యటించి అక్కడ నుండి వైరా కు చేరుకుంటారు. అనంతరం ఖమ్మంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు.






## సునీతకు బహుమతి అందజేస్తున్న పాపినేని

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు ఆదివారం అధ్యయనం లో భాగంగా కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్ కు పాపినేని రామ నర్సయ్య ఉపాధ్యాయులుగా వ్యవహరించి అన్ని రంగాలలో పురోగమిస్తున్న సోషలిస్టు చైనా అనే పాఠాన్ని బోధించారు. స్టడీ సర్కిల్ అనంతరం స్టడీ సర్కిల్స్ కి క్రమం తప్పకుండా హాజరవుతున్న మధిర డివిజన్ మహిళా సంఘం అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీతను అభినందిస్తూ స్వర్గీయ సీతారాం ఏచూరి చిత్రపటాన్ని రామ నరసయ్య మరియు మధిర డివిజన్ మహిళా సంఘం కార్యదర్శి పయ్యావుల ప్రభావతి అందజేశారు. ఈ స్టడీ సర్కిల్లో దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, చలమల హరికిషన్ రావ్, బొప్పాల రమేష్, బోయినపల్లి పున్నయ్య, బూర్గుల అప్పచారి, ఉప్పర శ్రీను, పిల్లలమర్రి వెంకట అప్పారావు, ఎస్.కె షీలార్, ఎస్.కె బాజీ షరీఫ్, ఏసుపోగు బాబు హాజరయ్యారు.

## కుమ్మర్ల అభివృద్ధికి ఫెడరేషన్ ద్వారా రూ.42 కోట్లు పంపిణీ చేశాం...

- ఏపీలో ఫెడరేషన్ ద్వారా 1050 సొసైటీల ఏర్పాటు..

- ఏపీ శాలివాహనమాజీ ఫెడరేషన్ చైర్మన్ ఐలాపురం రాజా

**సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త:**

సమాజంలోని అట్టడుగునా ఆర్థికంగా వెనుకబాటు తనంతో ఉన్న కుమ్మర, శాలివాహనులను అభివృద్ధి చేయటానికి గాను ఫెడరేషన్ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేసి రూ 42 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంఘం ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఐలాపురం రాజా అన్నారు. సత్తుపల్లి లోని కుమ్మర శాలివాహన ప్రజాపతి, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐలాపురం రాజా ను ప్రభాతవార్త కలవగా కొద్దిసేపు మాట్లాడారు. కుమ్మర్లు శాలువాహనులు ఆర్థికంగా బలపడాలంటే వారిని ఫెడరేషన్ ద్వారా సొసైటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా రుణాలు ఇచ్చి చేయూతనివ్వాలని ఫెడరేషన్ సృష్టికర్త మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య సూచనల మేరకు నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేసిందని రాజా ఈ సందర్భంగా గుర్తు చేశారు. తద్వారా తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి ఫెడరేషన్ చైర్మన్ గా నియామకమై రాష్ట్రంలో 1050 సొసైటీలుగా ఏర్పాటు చేసి ఒక్కొక్క సొసైటీకి 5 లక్షల రూపాయలు చొప్పున రుణాలు ఇప్పించి ఇందులో 50 సబ్సిడీ పోను మిగతా రెండున్నర లక్షలు ప్రభుత్వానికి చెల్లించే విధంగా రుణాలు పంపిణీ చేయడం జరిగిందని రాజా వివరించారు. ఒక్కొక్క సొసైటీలో పదిమంది సభ్యులుగా ఏర్పాటయి ఒక్కొక్కరికి ప్రభుత్వం నుండి 5000 రూపాయలు తొలిత ఇచ్చేవారని ఈ అమోంట్ ని తాను ఒక్కొక్కరికి 50,000 అందే విధంగా నిధులు పెంచడం జరిగిందని ఈ సందర్భంగా రాజా వివరించారు. తాను 2009 నుండి 2011 వరకు శాలివాహన సంఘం ఫెడరేషన్ చైర్మన్ గా పదవి నిర్వహించి కుమ్మర్లను ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి గాను ఫెడరేషన్ ద్వారా నా వంతు శాయశక్తుల కృషి చేయటం జరిగిందని ఈ పదవి ద్వారా తాను ఎంతో సంతృప్తి చెందానని ఈ సందర్భంగా ఐలాపురం రాజా అన్నారు.



ప్రభాతవార్తతో ఏపీ మాజీ శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ రాజా

- రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్‌గా ఐదేళ్లు

ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం కమిషనర్ గా2019 నుంచి 2024 వరకు పదవి నిర్వహించానని తాను రాకముందు ఇందులో 14 వేల కేసులు పెండింగ్లో ఉన్నాయని తాను వచ్చిన తర్వాత వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 12 వేల కేసులు క్లియర్ చేయడం జరిగిందని ఐలాపురం రాజా అన్నారు. తన ఐదేళ్ల పదవీకాలంలో కోవిడ్ సమయంలో సైతం గూగుల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను సైతం ప్రజలకు అయ్యా శాఖలకు సంబంధించిన సమాచారాన్ని క్లియర్ గా ఇచ్చి అన్ని వర్గాల ప్రజల్ని సంతృప్తి పరచడం జరిగిందని ఆయన అన్నారు. సమాచార హక్కు (ఆర్టిఐ) ద్వారా ఎక్కువగా రెవిన్యూ, మున్సిపల్ , ఆరోగ్య ,విద్య, హోం శాఖ, బీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ శాఖల నుంచి తదితర అన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి వస్తూ ఉండే అని వీటిని పరిశీలించి తరుచూ క్లియర్ చేస్తూ ప్రజలు సంతృప్తి చెందే విధంగా చేసేవారుమని రాజా అన్నారు. తనకు ప్రభుత్వం ఐదేళ్లపాటు అప్పజెప్పిన ఈ పదవిలో బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వం ఇటు ప్రజల నుంచి మెప్పు పొందానని తనకు చాలా సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా రాజా వ్యక్తం చేశారు. వీటితో పాటు విజయవాడ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఐదేళ్లు పదవిలో కొనసాగానని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ నెంబర్ (సెన్సార్ బోర్డు) గన్నవరం ఎయిర్ పోర్టు మెంబర్గా కొనసాగే సమయంలో ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈలా పలు రకాల పదవులు నిర్వహించి కుమ్మర శాలివాహనులతో పాటు పలు రకాల ప్రజలకు కూడా సేవలందించి సంతృప్తి చెందడం జరిగిందని ఐలాపురం రాజా ఈ సందర్భంగా పేర్కొన్నారు. పక్కన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు గంగాధర వీరయ్య, బాడిస మల్లికార్జున రావు లు ఉన్నారు.

## హలో కామ్రేడ్ ఛలో ఖమ్మండి

- సెంబర్ 26వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- పార్టీ శ్రేణులు కదలిరండి: సిపిఐ

**బోనకల్, ప్రభాతవార్త :**

డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్దిఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కలకోట గ్రామం లో వాల్ రైటింగ్ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా తోటరామాంజనేయులు మాట్లాడుతూ...మాట్లాడుతూ భారత గడ్డ పైన 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతోమంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ దని డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని పార్టీ శ్రేణులు కార్మికులు, కర్షకులు, రైతులు, శ్రేయోభిలాషులు, పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యురాలు యంగల వెంకటమ్మ , ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అబ్బాస్ మియా గ్రామ నాయకులు యంగల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.




## కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన విలువ

- ఉత్సాహంగా .....ఉల్లాసంగా కమ్మజన వనసమరాధన

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 16 ప్రభాతవార్త:**






కార్తీక మాస సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మవారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ట్ట్ర రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హరతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరఫున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# మత్తుపై భీకర యుద్ధం

- పోలీస్ శాఖ కంకణం
- వినూత్న కార్యక్రమాలు... విస్తృత తనిఖీలు
- చైతన్యమవుతున్న యువకులు
- మద్దతు తెలుపుతున్న స్వచ్ఛంద సేవా సంఘాలు
- వెల్లువెత్తుతున్న ప్రజాధారణ





**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తుంది. ఈ మేరకు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ సూచనల మేరకు పట్టణ సీఐ ఎం.నాగరాజు పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంఘాలు, ఫుల్ యూనియన్ నాయకులు,యువకులను భాగస్వామ్యం చేస్తూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఈ తరుణంలో అక్టోబర్ 31వ తేదీన రాజుల సత్రంలో ఈ అంశంపై అవగాహన కార్యక్రమం జరగగా... ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ చేతులెత్తి వేడుకుంటున్నా... యువత మత్తుకు బానిస కావొద్దు.. అంటూ మాట్లాడడం పలువురు హృదయాన్ని తాకింది. అదేవిధంగా నవంబర్ 7వ తేదీన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానం నుంచి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకుని అక్కడి నుంచి బ్రిడ్జి సెంటర్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పోలీసులతోపాటు యువకులు గొంతు కలిపి డ్రగ్స్ కు వ్యతిరేకంగా చేసిన నినాదాలతో భద్రగిరి హోరెత్తింది.

అదేవిధంగా 11వ తేదీన చర్ల రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా గల కెసిఆర్ కాలనీ ( డబల్ బెడ్ రూమ్ ఇండ్లు) వద్ద నిర్వహించిన కళాజాత కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. పోలీస్ శాఖలోని పలువురు సిబ్బంది కళాకారుల వేషం ఎత్తి మత్తుకు బానిసైతే ఎదురు పడే పర్యవసనాలు , శారీరక క్షీణింపు, విచక్షణ కోల్పోవడం, మృగంలా ప్రవర్తించడం కళ్ళకు కట్టినట్లు నాటకమాడి చూపించారు. ఉదాహరణకు మత్తుకు బానిసైనా యువకుల వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం వారు పడే వేదనను తెలియజేశారు. పోలీస్ శాఖ నిర్వహించిన కళాజాత కార్యక్రమాన్ని వీక్షించేందుకు సుమారు 300 మంది ప్రజలు పాల్గొన్నారు. పాల్గొన్న వారు మాట్లాడుతూ... మత్తుకు మేము బానిసలం కాకుండా... మరెవరో కూడా బానిసలు కాకుండా చూస్తామని ప్రతిజ్ఞ పునారు. దీంతో అక్కడివారు ఎంతగా ప్రేరేపితమయ్యారో అంచనా వేసుకోవచ్చు.

## - వినూత్న కార్యక్రమాలు... విస్తృత తనిఖీలు

ఒకపక్క ప్రజలకు డ్రగ్స్ పై వినూత్నంగా




అవగాహన కల్పిస్తూనే... మరోపక్క విస్తృతంగా నాఖాబందీ పేరిట ముమ్మర వాహన తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి 10 గంటల సమయం నుంచి సుమారు అర్ధరాత్రి మూడు గంటల సమయం వరకు భద్రాచలం నలుమూలల ప్రధాన రహదారులను మూసి వేస్తున్నారు.పోలీస్ సిబ్బంది తనిఖీ చేయనిది ఏ చిన్న వస్తువు... వాహనము కానీ పట్టణంలోనికి ప్రవేశించడం... ప్రవేశించినవి బయటకు వెళ్లడానికి అనుమతి ఇవ్వడం లేదు.... ఈ నాఖాబంధీ కార్యక్రమం పోలీస్ శాఖ ఈరోజు చేపడుతుందో సమాచారం లేకుండా ఒకేసారి భారీ బలగాలతో, సిఆర్పిఎఫ్ సిబ్బందిని సైతం సమన్వయం చేసుకొని ముమ్మరంగా వాహన



తనిఖీలు చేపడుతున్నారు.

వెల్లువెత్తుతున్న ప్రజాదారణ పోలీస్ శాఖ నిస్వార్ధంగా చేస్తున్న ఈ మత్తు పై భీకర యుద్దానికి క్షేత్రస్థాయిలో ప్రజాదారణ వెల్లువెత్తుతుంది. స్వచ్ఛంద సంఘాలను, యువకులను భాగస్వామ్యం చేయడంతో ప్రేరేపితమైన యువకులు తమ నివాస పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛందంగా అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తున్నారు. ఇటువంటి సమాచారాలు వస్తున్న కాలనీలపై పోలీస్ శాఖ డేగ కన్ను వేసి అనునిత్యం గస్తీ కాస్తున్నారు.

దీంతో డ్రగ్స్ వంటి మత్తు నియంత్రణపై పోలీస్ శాఖ చేస్తున్న కృషి సఫలీకృతమవుతుందని పలువురు స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలి...

## - 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాల అందజేత

**కొత్తగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త:**



కొత్తగూడెం క్లబ్ ఆదివారం జరిగిన మెగా జాబ్ మేళ కార్యక్రమం లో సింగరేణి సంస్థలో పనిచేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన సింగరేణి మాజీ ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియమకాలలో భాగముగా 374 మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు. కొత్తగూడెం శాసన సభ్యులు శ్రీ కూనంనేని సాంబశివ రావు, సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ముఖ్యఅతిధిలుగా హాజరై అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భముగా సిఎండి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణిలో 2,165 ప్రత్యక్ష ఉద్యోగాలు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది అని అదే విధంగా, ఈ రోజు మరొక 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్నాం అని, సంస్థలో చేరే సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. సింగరేణి ఉద్యోగుల కోసం 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేసి, ఇప్ప టికే 34 మందికి దాదాపు 30 కోట్ల బీమా సొమ్ము చెల్లించి వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించటం జరినది అని, కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచి, దాదాపు 200 మంది కుటుంబాలకు లబ్ది చేకూరినది అని తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ...136 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావటం చాలా సంతోషం అని, అలాంటి క్రమం తప్పకుండా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రముంలో డైరెక్టర్ (ఆపరేషన్)ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, గుర్తింపు సంఘం ఏఐటియూసి ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) , (ఈఈ సెల్) ఆర్సి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు, రాజకీయ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జాతి గౌరవానికి అందరు ఏకం కావాలి...

## - గిరిజన లంబాడి సంఘాల నూతన జాక్ ఏర్పాటు


## - జాక్ ఛైర్మన్‌గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవం...





**కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**

లంబాడి గిరిజన జాతి గౌరవాన్ని కాపాడేందుకు అందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని, పోరాడి మన హక్కులను మనం సాధించుకుందాం లంబాడి గిరిజన సంఘాల జేఏసీ ఛైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో ఆదివారం జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జాక్ ఛైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జాక్ ఛైర్మన్ మాట్లాడుతూ... జీఓ 3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం, విద్యా, ఉద్యోగ, రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని, గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ, జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు. గిరిజన చట్టాలైన పెసా, 1/70, 2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని, భద్రాచలం ఆలయ కమిటీ ఛైర్మన్, గిరిజనులకు కేటాయించాలని డిమాండ్ చేసారు. పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం ఛైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో



జడ్పీటీసీ, జడ్పీ ఛైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ ఛైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, టిటిఎఫ్ఎస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, బోడ లాలు నాయక్, భట్టు జుంకీలాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, ల. వెంకటేశ్వర్లు, లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్, జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, న్యాయవాది రమేష్, పూర్ణ చందర్ నాయక్,బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు, టిజిటిటీఎఫ్ శంకర్ నాయక్, కిషన్. మాలు, పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్, టీపీటీఎఫ్ హరిలాల్, గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ , సేవ్య నాయక్, రవి భాస్కర్, మోతీలాల్, లచ్చు, హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులంతా ఐక్యతగా ఉండాలి

**- మున్నూరు కాపుల వన సమారాధనలో శెట్టి**

**ఖమ్మం అర్బన్, నవంబర్ 16(ప్రభాతవార్త):**

ఏన్కూర్ మున్నూరు కాపులంతా ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు అన్నారు. ఆదివారం ఏన్కూర్ లో మున్నూరు కాపు వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శెట్టి రంగారావు,సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ... చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో మున్నూరు కాపులంత ఏకమయ్యి ఐక్యతతో స్నేహ భావంతో మెలగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ఏన్కూర్ మండలం అధ్యక్షులు కొవ్వూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.. ఈ



కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాసిన్ని శ్రీనివాస రావు, ఆవుల నర్సయ్య, తోట రామచంద్రయ్య, పిన్ని వెంకట నారాయణ, పేలప్రోలు వరశంకర ప్రసాద్, ముదిగొండ నరసింహారావు, సైదులు, పాశం నరసింహారావు మరియు మున్నూరు కాపు ఏన్కూర్ మండల సోదరులుసోదరీమణులు పాల్గొన్నారు.




# పుస్తకాలకు మించిన స్నేహితులు లేరు

**- ఖమ్మం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే.కరుణ కుమారి**

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 16 ప్రభాతవార్త :**

పుస్తకాలకు మించిన స్నేహితులు లేరని పుస్తక పఠనం తో విజ్ఞానం లభిస్తుందని ఖమ్మం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూడవ రోజు పుస్తక పఠనం గురించి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో ఉంటే నినాదాలతో గ్రంథాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గ్రంథాలయంలో చదివిన ఎంతో మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ ప్రత్యేక అతిధులు ఎస్ ఆర్



అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల లైబ్రరియన్ పగిడికత్తుల విజయకుమార్ తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా. నిర్మల కుమారి ఉమెన్స్ కాలేజీ లైబ్రరియన్ మల్లేశం కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏఆర్ సత్యవతి గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ ఎస్ లలిత కుమారి సుమలత విజయ కుమారి నాగలక్ష్మి ౖ రవిబాబు భూక్యా బాబు సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం

**- ప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికా రంగం**

**- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**- ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం నవంబర్ 16, ప్రభాతవార్త :**




ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి




రమేష్ బాబు లు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన ఖిజాతీయ పత్రికా దినోత్సవంఖిగా కొనసాగుతూ వస్తుందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, శ్రీధర్, రోజా, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు, జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన

**- సందడి చేసిన విశ్వకర్మ బంధువులు**

**- పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం**

**ఖమ్మం నవంబర్ 15, ప్రభాతవార్త :**



విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన అట్టహాసంగా జరిగింది. ఖమ్మం లోని చెరుకూరి వారి తోట లో ఆదివారంవిశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకలకు విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. తొలుత విశ్వకర్మ భగవానుడి పూజ, మహాశివుడి అభిషేకం అనంతరం విశ్వకర్మ భగవానుడి జండా ఆవిష్కరణ చేశారు.వివిధ రంగాలలో సామాజిక సేవలను నిర్వహిస్తున్న విశ్వకర్మ ప్రముఖులను ఘనంగా సత్కరించారు. దీనిలో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య వైద్యులువైద్య రామడుగు వీరభద్రాచారి దంపతులను ఘనంగా సన్మానించారు. గత 45 సంవత్సరాలుగా ఆయుర్వేద సిద్ధ హోమియోపతి ప్రకృతి వైద్యులుగా పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు వైద్య సేవలను అందిస్తున్నందుకుగాను, ఎందరో ఆత్మహత్య ప్రేరేపితులకు తన ఉచిత కౌన్సిలింగ్ ద్వారా జీవితం పట్ల ప్రతికూలమైన ఆలోచనల నుండి బయటపడేసి, సానుకూలమైన ఆలోచనలను కలిగించి కొత్త జీవితంలోనికి అడుగిడేందుకు కృషి చేస్తున్నందుకు గాను రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటీ చుక్కల మందు "స్వర్ణ బిందుప్రాసన" చుక్కల మందును ఉచితంగా అందిస్తున్నందుకుగాను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ బాధ్యులు విశ్వనాధుల పాపాచారి, కన్నోజు గురుబ్రహ్మం, పమ్మి వెంకటేశ్వరరావు,శ్రీ విశ్వ జ్యోతిర్లింగ పీఠం,ఖమ్మం పీఠాధిపతులు బ్రహ్మర్షి రామడుగు నరసింహాచార్య స్వామి, నాగలక్ష్మి ౖ, వజ్రాల కిరీటి చారి, రామడుగు ఆదిశేషు, సరికొండ మణిభూషణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మూడు ముక్కలాట పాలన నడుస్తోంది

**- బీసీ రిజర్వేషన్ బిల్లుకు మూడు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయి**

**- జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం**

**- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**ఖమ్మం నవంబర్ 15, ప్రభాతవార్త:**



బీసీ రిజర్వేషన్ బిల్లులో మూడు పార్టీలు మూడు ముక్కల ఆట ఆడుతున్నాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా తెలంగాణ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పాలన నడుస్తోందని వారు విమర్శించారు.పది సంవత్సరాల పాలనలో పక్క రాష్ట్రం ప్రజలు తెలంగాణాలో ఉంటే బాగుండేది అని అనుకునే వారిని, ఇప్పుడు అ పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ హయాంలో ప్రజలకు అని సంక్షేమ పథకాలు అందాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని వారున్నారు. జీవో జారీ చేయడం కోర్టు వేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లించిందన్నారు. బై ఎలక్షన్ లో అధికార పార్టీకే గెలుపు ఉంటుందని, దాని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ఢిల్లీలో ధర్నా చేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. ఏ రోజైనా కాంగ్రెస్ ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి చర్చ పెట్టరా అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి బీసిలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ఎంఐఎం, బిజెపి కలిసికట్టుగా పని చేసిందన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ రాని మెజార్టీ ఈరోజు వచ్చిందని దానికి నిదర్శనం మూడు పార్టీలు జతకట్టి ప్రజలను మోసం చేసిందన్నారు. పార్లమెంట్లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బీసీ బిల్లు రిజర్వేషన్ కోసం ఏ రోజైనా మాట్లాడిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మాత్రం హిందూ.. ముస్లిం.. అంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, మీ పక్షంలో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప్పల వెంకటరమణ, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బిచ్చల తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ, వీరభద్రం, షకీన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉండాలి

**- మణుగూరు వనభోజన మహోత్సవంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16:

అన్నింటా ఆర్యవైశ్యులు ముందుంటూ సమాజ సేవకు పాటుపడాలని, ఐక్యత తో ఉండాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. అయన ఆదివారం మణుగూరు మండలంలోని వెన్నెల జలపాతం వద్ద నిర్వహించిన ఆర్యవైశ్య కార్తీక మాస వనభోజనం మహోత్సవ కార్యక్రమానికి ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి మ్రలతో కలిసి హాజరై మాట్లాడారు. ఇప్పటికే ఆర్య వైశ్యులు సమాజసేవలో ముందున్నారని, వాసవి క్లబ్ నుండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిత్యం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునారన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో ఆర్యవైశ్యులందరూ ఏకతాటి పైకి వచ్చి ఒకరికొకరు సహకారం అందిస్తూ ఆర్యవైశ్యులు అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండల ఆర్యవైశ్య అధ్యక్ష కార్యదర్శులను, మణుగూరు వాసవి, వనిత వైభవం క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. పిల్లలకు ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, దారా రమేష్, ఎలుగూరి నగేశ్ కుమార్, ధారా మల్లిఖార్జున రావు, దోసపాటి నాగేశ్వర రావు, నియోజకవర్గ, మండల, పట్టణ ఆర్యవైశ్య ప్రతినిధులు కత్తి రాము, చిత్తలూరి రమేష్, బండారు నరసింహారావు, కడవండి విశ్వనాథ గుప్త, దోసపాటి స్వర్ణ, స్వరాజ్యరావు, కోటగిరి సందీప్, రేపాక వెంకన్న, కేశ రాజేంద్ర ప్రసాద్, గాదం శెట్టి సుబ్రహ్మణ్యం, వందనపు వాసు, చిట్టురి శేషు బాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, మిట్టపల్లి శ్యామ్, బొగ్గవరపు అంజలి, సుగ్గల బాను తదితరులు పాల్గొన్నారు.






# ఈ నెల 23, 24 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16:




ఈ నెల 23,24 తేదీలలో మణుగూరులో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. అయన ఆదివారం శ్రామిక భవనంలో సిఐటియు సీనియర్ నాయకులు బొల్లం రాజు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 30 సీఐటీయూ అనుబంధ రంగాల నుండి 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సిఐటియు కేంద్ర కమిటీ కోశాధికారి ఎం సాయిబాబు, తెలంగాణ రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభలకు 22 మండలాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు 40 సంవత్సరాల తర్వాత పారిశ్రామిక కేంద్రమైన మణుగూరులో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని అన్నారు అసంఘటిత రంగ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు రోజురోజుకు పెరిగిపోతున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పనలు ఈ మహాసభలు చేస్తామన్నారు. సింగరేణి, భద్రాద్రి పవర్ ప్లాంట్, బిపిఎల్ కంపెనీలలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ తో మహాసభ నిర్వహిస్తున్నామన్నారు అంగన్వాడి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, ఆశా వర్కర్ల, మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిన సిఐటియు మహాసభలు మణుగూరులో జరగడం విశేషమని అన్నారు. డిసెంబర్ 7 ,8 తేదీలలో రాష్ట్ర మహాసభలు మెదక్ లో జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలకు 23 జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దెల శ్రీనివాసరావు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పిట్టల నాగమణి రైతు సంఘం నాయకులు కుంజా రాజు ఇతర కార్మిక సంఘాల నాయకులు కోండ్రు గౌరీ ,శ్యామల , ములకల ఉత్తమ్ , పల్లపు నాగేశ్వరరావు, పసునూరి సంజీవరెడ్డి, ఆర్ శ్రీను, బండారు సారిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న టీబీజీ కేఎస్ రాష్ట్ర సెంట్రల్ కార్యవర్గ సమావేశం

**- మణుగూరు ఏరియా టీబీ జీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16:

ఈ నెల 18 న మంగళ వారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ( టీ బీ జీ కే ఎస్) రాష్ట్ర కేంద్ర కార్యవర్గ సమావేశం మణుగూరు ఏరియా పీవీ కాలనీ జయ శంకర్ సార్ టీ బీ జీ కే ఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మణుగూరు ఏరియా టీ బీ జీ కే ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. అయన ఆదివారం స్థానిక టీ బీ జీ కే ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. టీ బీ జీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర నాయకులు,సింగరేణి వ్యాప్తంగా ఉన్న సెంట్రల్ కమిటి , బ్రాంచి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారని ఆయన తెలిపారు. సింగరేణి ప్రస్తుత స్థితి గతులు, సంస్థ పరిరక్షణ,కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలు,అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలు ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్ నిర్ణయాలు చేయనున్నారని ఆయన తెలిపారు.. సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్ పోరాటాలకు ఈ సమావేశంలో శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఇజ్రాయిల్ , రామాచారి, మునిగేల నాగేశ్వర రావు,మురళీ కృష్ణ, మస్తాన్, పడ్డం శ్రీనివాస్, సింగర్ పవన్ కుమార్ బంగారి పవన్ కుమార్,, సుద్దాల సంపత్ కుమార్, ముకేశ్ కుమార్, జంగం రాజ్ కుమార్,దిశెట్టి రమేష్ బాబు, చిరుత వెంకటేశ్వర్లు, రవి బాబు,గుగులోత్ రమేష్, సేవా నాయక్, కమటం పరమేష్ కుమార్, ఇమ్రాన్, కళ్యాణ్, నరేష్, రేవన్,కటారి ప్రసాద్, వినయ్ కుమార్, నరేందర్, రేవన్ శ్రీనివాస్, సురేష్, ఇమ్రాన్ ఖాన్ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి జిల్లా కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16:

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కుమ్మరి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మణుగూరు మండలం లోని కుమ్మరి బజార్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తాడూరు శ్రీనివాసరావు గారు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ అధ్యక్షతన ఆదివారం జిల్లా కుమ్మరి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుమల్లెలవీరనారాయణ, గౌరవ సలహాదారులు. పోతు గంటి శ్రీను,గౌరవ సలహాదారులు. ఇందారపు లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు గా గంగాధరీ వీరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గా తిగుళ్ల శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు గానాగారపు సతీష్ కుమార్,జిల్లా కోశాధికారిగా దామర మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా జల్లారపు శ్రీనివాస్ రావు,జిల్లా ప్రచార కార్యదర్శి గాజల్లారపు సత్యం, వృత్తిదారుల విభాగం అధ్యక్షులు మామిడి సురేష్,వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి సిలువేరు పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులుతొర్లి కుంట సత్యం,జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు నరేందర్,జిల్లా సహాయ కార్యదర్శి జుత్తుక సల్మాన్ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధరపు రవీందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మనగొట్టి చిన్న రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కూనారపు శ్రీనివాసరావు తదితరులకు జిల్లా నూతన కమిటీని సభాముఖంగా నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి అందజేసిన్నట్లు తెలిపారు.

# అన్నారుపాడులో వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 16:



మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన డాక్టర్ రమేష్ (ఎంబిబిఎస్, ఎంఎస్, జనరల్ సర్జన్) కుటుంబ సమేతంగా శనివారం రాత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. అన్నారుపాడు గ్రామానికి చెందిన డాక్టర్ రమేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరులో సొంత ఆస్పత్రిలో గత కొంతకాలంగా వైద్య సేవలు అందిస్తూ పేరు సంపాదించారు. స్వగ్రామంలో కూడా ఆయన ప్రతి ఏటా ప్రత్యేకంగా ఏదో ఒక ప్రజోపకార్యాన్ని నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అయ్యప్ప మాలధారణ తీసుకున్న డాక్టర్ రమేష్ సొంతూరు అన్నారుపాడు గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. నలుమూలల నుంచి అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన స్వాములు మహా పడిపూజ కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. పలు రకాల పూలతో స్వామి వారిని సుందరంగా అలంకరించారు. రాత్రి 7 గంటలకు అయ్యప్ప స్వామి ప్రత్యేక అభిషేక పూజలను ప్రారంభించారు. అనంతరం 18 మెట్లంబడి పడి వెలిగించిన అనంతరం అయ్యప్ప స్వామి దీక్ష దారులు భజన కార్యక్రమాలు చేపట్టారు. అయ్యప్ప స్వామి నామస్మరణ, కీర్తనలతో ఆ ప్రాంతం మారు మోగింది. అయ్యప్ప స్వాములు, భక్తులకు సద్ది కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అన్నారుపాడు గ్రామంలో ఏర్పాటు చేయటం చాలా సంతోషకరంగా ఉందని డాక్టర్ రమేష్ కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు పద్మ, హనుమ దంపతులు, కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 19న ఎంపీడీవోకు వినతి పత్రాలు అందజేత

**- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రహదారులు దెబ్బతిని అధ్వాన స్థితికి చేరుకున్న నేపథ్యంలో ఈ నెల 19న అన్ని మండల కార్యాలయాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ప్రభాత వార్త తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు తమ ప్రాంతాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## 150 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం

ఇల్లందు అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 150 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఆన్‌గ్రిడ్ సోలార్ ప్రాజెక్ట్‌ను ఆదివారం సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ ప్రారంభించారు. అనంతరం చెర్మన్, డైరెక్టర్ పి. పి. కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర (ఓ. పి) యల్. వి. సూర్యనారాయణ సోలార్ ప్లాంట్ నిర్మాణం, పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల



నుండి వివరాలు తెలుసుకున్నారు.సిఎండీ రేగళ్లపాడు లైబ్రరీ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నికి పాల్గొన్నారు. అనంతరం అక్కడ ప్రజలతో మాట్లాడి లైబ్రరీ పనులు తొరగా జరిగేలాచుడాలన్నారు. అనంతరం ఇల్లందు ఏరియా జి. యం. వి. కృష్ణయ్య సోలార్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదా సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో జి. యం. ఫైనాన్స్ సుబ్బారావు, ఎస్ ఓ టూ జి. యం. డి రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, కె. ఓ. సి. పి. ఓ. గోవిందా రావు, డి.జి.యం (పర్సనల్) అజ్మీర తుకారాం, డి.జి.యం (సివిల్) రవికుమార్,డి. జి. యం. ఐ ఇ డి ప్రభాకర్, డి.జి.యం (వర్క్ షాప్) నాగరాజు, అధికారులు పాల్గొన్నారు

## తెలివితేటలు ఎవరి సొత్తు కాదు...

- కృషి పట్టుదలే విజయానికి సోపానాలు
- ఈ జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం
- త్వరలో మల్టీఫెక్స్, షాపింగ్ మాల్స్ ఏర్పాటు
- విజయవంతమైన జాబ్ మేళా
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త:







కృషి, పట్టుదల, సమయ పాలనను పాటించి చదువులు సాగిస్తే విజయాలు వాటంతటవే వరిస్తాయని, నేటి యువత పెద్ద ఎత్తున చదువులపై శ్రద్ద పెట్టి భవిష్యత్తు్న బంగారుమయంగా తీర్చుదిద్దుకోవాలని, ఇలాంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోని ఉద్యోగాలు సాధించి ఆర్ధిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని, ఈ జాబ్మేళా నిరుద్యోగుల పాలిట వరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 71 కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు సుమారు 8500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వలు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచిన వారికి అప్పటికప్పుడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు జారీ చేయడంతో పాటు వివిధ కంపెనీలు 3వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. దీంతో నిరుద్యోగు ) కుట్నుబాల్లో సంతోషాలు వెల్లు విరిశాయి. ముందుగా ఎంఎల్ఏ కూనంనేని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరామ్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పోట్రు, ఎస్పి రోహిత్ రాజ్ తో కలిసి జ్యోతి ప్రజల చేశారు. అనంతరం జరిగిన సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ... ఉన్నత చదువులు చదువుకుని ఎందరో నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం కేంద్రంగా జాబ్మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని, తెలివితేటలు ఏ ఒక్కరి సొత్తుకాదని, పట్టుదలతో చదివి పైకి ఎదగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు చేజిక్కించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరుత్సాహానికి గురుకావద్దని, భగత్సంగ్, చేగవేరా, అంబేద్కర్, అబ్రహం లింకన్ వంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నేడు ఎంతో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచుకుంటూ, ఆంగ్లభాషపై పట్టుపెంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని, అనుభవం ఎంతో గొప్పదని తెలిపారు. ఓటమి నుంచి నేర్చుకున్న పాఠలాను నెమరు వేసుకుంటూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ ముందుకు సాగిన వారు జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినప్పటికీ చలించరన్నారు. పుట్టగానే ఎవ్వరూ గొప్పవారు కారని, పేదరికం నేర్పిన పాఠాలను మదిలో పెట్టుకుని ఎదిగేందుకు ప్రయత్నించిన వారే మేధావులని, ప్రస్తుతం మన మధ్యలో ఉన్న ఐఏఎస్. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐపిఎస్, ఎస్పి రాహుల్ మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే అని, వారు నేడు నమాజంలో ఉన్నతమైన హోదాల్లో ఉన్నారని, అందుకు వారు చేసిన కృషే కారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతుందని, ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ రెండేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. శిథిలావస్తకు చేరిన బస్టాండ్ను పూర్తిగా తొలగించి రూ.16 కోట్లతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం రూపురేఖలు మార్చేందుకు మల్టిఫెక్సీతో పాటు షాపింగ్ కాంప్లెక్ నిర్మించనున్నామని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. అందే విధంగా పోస్టాఫీస్ సెంటర్ నుండి డబుల్ రోడ్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో రద్దీని తగ్గించేందుకు రూ.400 కోట్లతో బైపాస్ రోడు నిర్మించనున్నామని తెలిపారు. ఇప్పటికే ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని, త్వరలో బటి హాబ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాల్వంచ కేటిపిఎస్లో 800 మెగావాట్ల సామర్థం గల రెండు విద్యుత్ కేంద్రాలను త్వరలో నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని, ఇందుకోసం ఢిల్లీకి చెందిన ఓ సంస్థ ద్వారా సర్వే కూడా చేసినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు తీవ్ర కృషి జరుగుతోందని, ఇందుకు కలెక్టర్ తోడ్పాటు మరువలేనిది అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో డయాలిస్ రోగుల సౌకర్యార్థం 20 డయాలిస్ యంత్రాలను అందుబాటులోనికి తెచ్చామని, మౌళిక నదుపాయాల కల్పనతో పాటు ప్రజారోగ్యానికి కూడా పెద్దపీఠ వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటిలు నియోజకవర్గాభివృద్ధికి ఎంతగానే సహకరిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... పేదరికం గొప్ప వరమని, ఆ నేపథ్యం నుండివచ్చి నేను కష్టపడి చదువుకుని జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. చదువొక్కటే మనిషి జీవితాన్ని అందంగా మారుస్తుందని, ఆ చదువుని నమ్ముకున్న వారు ఎవ్వరూ చెడిపోలేదన్నారు. ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతు యువత జీవితాలు వారి నడవడికమీద ఆధారపడి ఉంటాయని, చదువుకునే రోజుల్లో చదువులపైనే శ్రద్ధ పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం డైరెక్టర్ పా గౌతం పోట్రు మాట్లాడుతూ యువత ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థానాల్లో నిలవాలని, సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అనంతరం సిఎం అండ్ ఎండి బలరామ్ నాయక్ మాట్లాడుతూ తాము చుదువుకునే రోజుల్ల ఇన్ని సౌకర్యాలు లేవని, పట్టుదలలే పెట్టుబడిగా కష్టపడి చదివామని, ఇళ్లకు దూరంగా ఉంటూ కాలేకడుపులతో పుస్తకాలతో కుస్తీవట్టామని అందుకే నేడు మీముందు సగర్వంగా నిలిచామని తెలిపారు. అనంతరం కారుణ్య నియామకాల్లో భాగంగా 374 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రెటరి వంగా వెంకట్, కార్పోరేట్ సెక్రెటరీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు, ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ రంజాక్, పితాంబరం, ఏఐటియూసి నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, నలిగంటి శ్రీనివాస్, ఉప్పుశెట్టి రాహుల్, ఫయూమ్, భూక్య ధన్రు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సందడిగా వన సమారాధన వేడుకలు

- మున్నూరు కాపు, ఆర్యవైశ్య వన భోజనాలు
- ముఖ్య అతిథులుగా ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త:



కార్తీకమాసం ను పురస్కరించుకొని ఇల్లెందులో ఆదివారం మున్నూరు కాపు ఆర్యవైశ్య సంఘాల వన సమారాధన వేడుకలు ఘనంగా జరిగాయి. మున్నూరు కాపు వన సమారాధన వేడుకలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కోరము కనకయ్య, ఏసిపి సాదుల సారంగపాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్తీక మాసంలో శివుని కృప అందరిపై ఉండాలని ఆ భగవంతుని కోరారు. ఇల్లందు మునుడు కాపు సంఘ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారు. మున్నూరు కాపు కుల బాంధవులు ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎసిపి సారంగపాణినీ శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సామూహిక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ప్రజలు పు ట్టం పురుషోత్తం, రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, తిరుపతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ అధ్యక్షులు సంగాని రజినీకాంత్, హైదరాబాద్ ఏసీపీ సాదుల సారంగపాణి, హైదరాబాద్ సీఐలు రామిశెట్టి సురేష్, జక్కుల శంకర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ ఎస్ఐ శ్రీనివాస్, తోట రామారావు, ప్రసాద్, ప్రకాష్ రావు, దిండిగాల రాజేందర్, పింగళి నరేష్, రాష్ట్ర జర్నలిస్ట్ ఫారమ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, ఆకుల చందర్, రంగనాథ్, పులి సైదులు, కటకం పద్మావతి, పగడాల చందు, దంతాల ఆనంద్ పాల్గొన్నారు.

### - సందడిగా ఆర్యవైశ్యుల వనభోజనాలు..

ఆర్యవైశ్యుల వన సమారాధన వేడుకలు రొంపేడు సమీపంలోని మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాజీ మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. సమాజంలో ఆర్యవైశ్యులు సేవా దృక్పథంతో ముందుకు సాగడం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుండడం గర్వకారణం అన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కుల నాయకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో వనంలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రల అను, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, భోనగిరి రమేష్, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, సత్యంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ నాయకపోడు వన సమారాధన



దమ్మపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:
మండలంలోని గోపాలపురం గ్రామంలో ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఆదివారంప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి విశేషస్పందన లభించింది. గోపాలపురం శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోనిపామాయిల్ తోటలో జరిగిన ఈ వేడుకకు సుమారు 4 వేల మంది ప్రజలుతరలివచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలపోటీలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ తల్లి డబ్బు తాళాలతో అందించినఅలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలుతండోపతండాలుగా విచ్చేసి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులతో గోపాలపురం ఉత్సవంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీనాయకపోడు సంఘ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిర్లింగార్చన





దమ్మపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:
మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలోఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసపర్వదినాలను పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 9 గంటల నుండి సహస్ర లింగార్చనకార్యక్రమం, రుద్ర హోమము, పూర్ణాహుతి సాయంత్రం 6 గంటల నుండి జ్యోతిర్లింగార్చన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకఅభిషేక్, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనేక మందిభక్తులు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భవ్యశ్రీని సన్మానించిన ఐఎఫ్ఎల్ సంస్థ



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త:
ఐఎఫ్ఎల్ గ్రీన్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్థానికచెస్ క్రీడాకారిణి భవ్యశ్రీని ఘనంగా సన్మానించారు. ఆదివారంజంగారెడ్డిగూడెం లో రిజినల్ కార్యాలయం నందు మేనేజింగ్ డైరెక్టర్బొమ్మ గాని బాలకృష్ణ ఆధ్వర్యంలో భవ్య శ్రీలక్ష్మి తో పాటు తల్లిదండ్రులుఅయిన కేశిబోయిన వీరాంజనేయులు!!రమాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు.అనంతరం బొమ్మగాని బాలకృష్ణ మాట్లాడుతూ చదరంగంలో రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతూ అశ్వారావుపేట ప్రాంతానికి గుర్తింపుతెచ్చిన భవ్యశ్రీ లక్ష్మి మరిన్ని విజయాలు సాధిస్తూ మంచి ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఈనెల 20వ తారీఖున జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో కూడా విజయంసాధించాలని మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి స్తున్నామని అన్నారు. మా సంస్థ ప్రత్యేక అభినందనలతో పాటుపారితోషికంగా రూ.10వేలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సన్మానకార్యక్రమంలో ఐ ఎఫ్ ఎల్ గ్రీన్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లు ఎస్కె అబ్దుల్ రెహ్మాన్ బాబా, సయ్యద్ మహబూబ్, ఎస్కె పాషా, అత్తిలివీరబాబు, ఎస్కె ఇక్బాల్,జొన్నలగడ్డ కాంతారావు, ఖలీల్ భాష, రవికుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త
దుగ్గొండి మండలం గుడ్డెలుగులపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమలాపురి రాజేశ్వర్ రావు తల్లి నర్సు బాయ్ దశదిన కర్మకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల వివిధ కారణాలతో మరణించిన చల్ పూరి గణేష్, ఏడ్లే కొమురయ్య, నల్ల బుచ్చక్క కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, గుడ్డెలుగుల పల్లె బిఆర్ఎస్ గ్రామ పార్టీఅధ్యక్షులు మంద ఈశ్వరయ్య, ముద్దునూరు మాజీ సర్పంచ్ రేవురి సురేందర్ రెడ్డి, దుగ్గొండి మండల బిఆర్ఎస్ యూత్ ఉపధ్యక్షులు మేకల రాజ్ కుమార్యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్కు కొమురయ్య( 85) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకొని కొమురయ్య మృతి పట్ల విచార వ్యక్తం చేసి మృతదేహంపై పులమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్నతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి కొమురయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేసి పరామర్శించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిపీసీసీ సభ్యులు



నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోశాల మమతరవి దంపతుల కుమారుడు సాయిగణేష్ రమ్య దంపతుల వివాహ మహోత్సవం ఆదివారం నెక్కొండ రోడ్డులోని రెడ్డి ఫంక్షన్ హాల్లో జరగగా వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, ఆవుల రాములు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.




## గౌడ సంఘం కార్తీక వన సమారాధన



దమ్మపేట, రూరల్ నవంబర్ 16 ప్రభాత వార్త:
కార్తీకమాస పర్వదినాలను పురస్కరించుకొని దమ్మపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. నల్లకుంట నుండి చిన్న గొల్లగూడెం వెళ్లే దారిలో ఉన్న దారా తాతా రావు పామాయిల్ తోట నందు గౌడ సంఘం అధ్యక్షులు



పానుగంటి చిట్టిబాబు నేతృత్వంలో వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం తొలుత వేదికపై గౌడ సంఘంలో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో కులం నుండి ఉన్నత స్థానంలో ఉన్నవారు, ఇతరులు వారి వారి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వందలాది మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం నుండి చిన్నారులకు మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చీపు మాన్విత చేసిన కూచిపూడి నృత్యం ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల గౌడ సంఘం పెద్దలు, భారీ ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## వనదుర్గాంబిక ఆలయంలో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీవనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు జరిపారు. కార్తీక మాస పర్వదినాలను పురష్కరించుకొని పలువురుఅమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపారు. చుట్టు పక్కలప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వనభోజనాలతో ఐక్యత..స్నేహ భావం.

### మున్నూరు కాపు ఆధ్వర్యంలో

### వైభవంగా కార్తీక వనభోజనాల సందడి.

*ఏన్కూరు, నవంబర్16, ప్రభాత వార్త :*

కార్తీక మాస వన భోజనాలతో ఐక్యత..స్నేహభావం పెంపొందుతుందని మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు..మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం అన్నారు.కార్తీకమాసం పురస్కరించుకొని మం డల కేంద్రమైన ఏన్కూరు సమీపంలోని శెట్టిపల్లి వెంకట రామారావు మామిడి తోట లో మున్నూరు కాపు ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం వైభవంగా జరిగింది. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన సమా రాధ న..వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మున్నూరు కా పు మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ముందుగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసి..శివుడికి అభిషేకాలు చేసిన అనంతరం ఉసి రి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావే శంలో ముఖ్య అతిథిలుగా మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు.. పుటం పురుషోత్తం పాల్గొని మాట్లాడుతూ..ఎంతో పవిత్రమైన కార్తీక మాసంలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించడం సంతోష



కరమన్నారు.కార్తీక మాస వనభోజనాలు ఐక్యతకు ప్రతీకలని ఆయన అన్నారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల ని ఆయన సూచించారు.చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో మున్నూరు కాపు లంత ఏక మయ్యి ఐక్యతతో స్నేహ భావంతో మెలగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడ తాయని అన్నారు.

మున్నూరు కాపు మండల నాయకులు శెట్టిపల్లి వెం కటేశ్వరరావు మాట్లాడుతూ..కార్తీకమాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది అని..ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం..ఆరోగ్య సందేశాన్ని కార్తీక వన భోజనాలు మనకు సాటి చెబుతున్నాయని అన్నారు.హైందవ ధర్మం మార్గాన్ని అ నుసరించి అనాదిగా వస్తు న్న ఎన్నో పర్వదినా లను మనం పాటిస్తూ వస్తున్నామ ని..ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన



కార్యక్రమం.. దీనినే కార్తీక వనభోజనాలుగా మున్నూరు కాపు ఆధ్వర్యంలో జరుపుకోవడం మన అందరికీ ఎంతో సంతోష దాయకరమన్నారు.మనమందరము ఒకచోట చేరి సామూ హిక వనభోజనాలు చేయడం అభినందనీయమన్నారు.అనంతరము మున్నూరు కాపు సంఘ నాయకులను శాలువాలతో సన్మానించారు.ఈకార్య క్రమంలో ట్రస్ట్ బో ర్డు కార్యదర్శి కనిశెట్టి నర్స య్య,సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జ నార్ధన్,శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కనిశెట్టి నరసయ్య,కాసిన్ని శ్రీనివాసరావు,ఆవుల నర్స య్య,తోట రామచంద్రయ్య,పిన్ని వెంకట నారాయణ,పేలప్రోలు వరశంకర ప్ర సాద్,ముదిగొండ నరసింహారావు,ఇవ్వరి సైదులు,పాశం నరసింహారావు,ఆది నర సింహారావు,ముదిగొండ నాగేశ్వరరావు,ఆది వెంకటేశ్వర్లు,మున్నూరు కాపు ఏన్కూ రు కాపు సోదరులు,సోదరీమణులు పాల్గొన్నారు.

# ఘనంగా కమ్మ జనసేన వన సమారాధన

*వైరా టౌన్ నవంబర్ 16 (ప్రభాతవార్త)*

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమ్మ జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రం సోమవరం గ్రామ



సమీపంలోని మామిడి తోటలో కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వన సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ



చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,కమ్మ కులస్తులు ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కమ్మ కులస్తులు ఏ రంగంలో ఉన్న కమ్మ జాతి అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. కమ్మ జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహానుభావుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.తాతల తండ్రుల నాటి నుంచి కమ్మ జాతికి గౌరవమైన పేరు ఉంది. గ్రామీణ ప్రాంతాల నుంచి రైతుగా కార్పొరేట్ వ్యవస్థల్లో సీఈవోలుగా పరిశ్రమల స్థాపించి అన్ని వర్గాలకు సమచితస్థానం కల్పించిన ఘనత కమ్మ కులస్తులదే నని అన్నారు.కమ్మ కులస్తులు ఇతర కులాల అన్ని వర్గాలను గౌరవించే విధంగా ఉండాలి.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తన హయాంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని అన్నారు.వైరా ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాన



ని అన్నారు. జిల్లాలో గ్రీన్ఫీల్డ్ హైవే రహదారులు నిర్మించా జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్ననని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కమ్మ జన సేవా సమితి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

*కామేపల్లి,నవంబర్ 16 ప్రభాతవార్త:*

ఆరోగ్యవంతులు రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని ఎస్ఐ పి.శ్రీకాంత్ కోరారు. తిరుమల సేవా ఫౌండే షన్ చైర్మన్ చల్లా తిరు మల్ రావు జన్మది నం సందర్భంగా ముచ్చర్ల గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు.శిబిరంలో 35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదా నం చేశారు. చల్లా తిరు మలరావు మాట్లాడుతూ సకాలంలో రక్తం లభించక తలసేమియాతో బాధపడుతు న్న చిన్నారులు, గర్భిణీ స్త్రీలు,ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులు ఎంతో మంది ఇ బ్బంది పడుతున్నారని అన్నారు.తామం తా వారందరికీ అండగా ఉన్నామంటూ యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయటం చాలా సంతోషంగా ఉందన్నా రు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల కొండ నాగరాజు, ప్రధాన కార్యదర్శి చల్లా సాయికుమార్,బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెం పాటి శ్రీనివాస రావు,ఎన్ డి జిల్లా నాయ కులు కోలా లక్ష్మీ నారా యణ,బిజెపి ఓబీసీ సెల్ జిల్లా నేత వేముల వెంకటనారాయ ణ,అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, మండల అధ్యక్షులురాయల వీరన్న,ఆ సంఘం మండల నాయకులు ఉప్పతల రాము,కోటి,గుంజి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.రక్తదాన శిబిరాల తో పాటు అనేక సామా జిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాధి తులతో పాటు ప్రజలకు అండగా నిలుస్తు న్నందుకు తిరుమల సేవా ఫౌండేషన్ చైర్మన్ చల్లా తిరుమలరావు,ఆ ఫౌండేష న్ ప్రతినిధులను అభినందించారు. చల్లా తిరు మల్ రావు ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు వెన్నుదన్నుగా నిలవాల ని అ ఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాయ ల వీరన్న పిలుపునిచ్చారు.




## నేను ఎంత అందంగా..ఉన్నానో.

*ఏన్కూరు,నవంబర్ 16, ప్రభాత వార్త*



:కాకి పిల్ల..కాకికే ముద్దు అన్నచందంగా కోతి మొహం (అందం) కోతికే ముద్దు వచ్చిన సంఘటన ఇది..ఏన్కూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ద్విచక్ర వాహనానికి ఉన్న అద్దంలో కోతి తన మొఖాన్ని చూసుకుంటూ నేను ఎంత అందంగా ఉన్నానో..అనుకుంటూ తలకాయను సవరించుకుంటూ పదే పదే అద్దంలో చూసుకుంటూ..మురిసిపోతూ తన మొఖాన్ని అద్దంలో ముద్దు పెట్టుకుంటుంది.ఈ దృశ్యాన్ని ప్రభాత వార్త తన కెమెరాలో బంధించింది.

## ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక చేయూత



*వైరా టౌన్ నవంబర్ 16 (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డు శాంతినగర్ కి చెందిన ఆదూరి ప్రేమ్ కుమార్ తనయుడు ఆదూరి జస్విన్ కుమార్ కు వికారాబాద్ లోని మహావీర్ మెడికల్ కాలేజీలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటు రావడం జరిగింది.ఈ నేపథ్యంలో విద్యార్థి చదువు ఖర్చులు నిమిత్తం ప్రవాస భారతీయుడు ఎన్నారై కొండబోలు సురేష్ 15000 రూపాయల ఆర్థిక చేయూతను వైరా ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదగా ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఎన్ఆర్ఐ కొండబోలు సురేష్ అందిస్తున్న చేయూత ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గుడపాటి సూర్యం, బెజవాడ వీరబద్ర రావు, ఆదురి ప్రేమ్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలని దిష్టి బొమ్మ దగ్ధం



*కారేపల్లి నవంబర్ 16 ప్రభాత వార్త*

ప్రజా పోరాటాలలో భాగంగా పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలియజేస్తే న్యూ డెమోక్రసీ నేతలపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టారని వాటిని ఎత్తివేయాలని న్యూ డెమోక్రసీ నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పేరుపల్లి గ్రామంలో ఏఐకేఎంఎస్ నాయకులు న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూఈనెల 13వ తారీఖున అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రైతు కూలీలతో ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్కు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశామన్నారు.ఆవు నూరి మధు ,జే వెంకట్రాంరెడ్డి వై ప్రకాష్ ప్రజా సంఘాల నేతలపై అక్రమ కేసులు బనయించారన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోగా అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో జరిగే ఆందోళనకు ప్రజా పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాస్ రెడ్డి , అలం గురవయ్య చంద్రయ్య సుగుణ వై జానకి నాగేశ్వరరావు కోటేష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు




## పలు సంఘాల వన సమారాధన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి....

**సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య ,రెడ్డి ,రజిక, సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పలు ప్రాంతాల్లో కార్తీక వన సమారాధన మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని గౌరు గూడెం బిఈడి కాలేజీలో రెడ్డి కార్తీక వన సమారధన, అయ్యగారి పేట శ్రీవాణి గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఆర్యవైశ్య కార్తీక మాస వన సమారాధన, ఎన్టీఆర్ కాలనీలో రజక సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిదులుగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ హాజరై ఆయా సంఘాల నిర్వాహకులు అందర్నీ ఐక్యం చేసి ఈ కార్యక్రమాలు



నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, ఆర్యవైశ్య మండల, పట్టణ ,అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు, భీమి రెడ్డి సుబ్బారెడ్డి , దొడ్డ శ్రీనివాసరావు, కమలపాషా, కంటే నాగలక్ష్మి, మందపాటి పద్మావతి జ్యోతి, దూదిపాల రాంబాబు, ఆర్యవైశ్య, రజిక, రెడ్డి ప్రముఖులు, హాజరైయ్యారు.

## ఘనంగా కార్తీక మాస వన సమారాధన

**- ముఖ్య అతిథిగా కల్లూరు ఎస్సై జి హరిత**

**కల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వీరబ్రహ్మేంద్ర నగర్ సమీపంలోని మామిడి తోటలో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వనసమా రాధన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ముఖ్య అతిథిగా హాజరై కల్లూరు ఎస్సై హరిత ని సన్మానించి . విశ్వబ్రాహ్మణ సంఘం లో విద్యావంతులు, వారి పిల్లలు అత్యున్నతమైన విద్యలో మొదటి స్థానంలో ఉన్నవారికి



విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు అభినందించి వారికి షీల్డ్ బహుకరించి శాలువాతో సన్మానించారు. తరువాత ఆటపాటలతో నాట్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పిల్లలు ఆటలొ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్లూరు ఐకెపి ఆధ్వర్యంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోలు

**కల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని లక్షి ్మపురం ( రాళ్ల బంజర ) పంచాయితీ పరిధిలో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఐకెపి వారి త్రివేణి గ్రామ సమైక్య గ్రూప్ సభ్యులు ఆధ్వర్యంలో, తేమ శాతాన్ని పరిశీలించి కాటలు నిర్వహిస్తున్నామని, ఏ రోజు కాటా వేసిన ధాన్యం ఆ రోజు మిల్లర్స్ కు పంపిస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ ఆదేశాలతో ప్రతి రైతు దగ్గర ధాన్యం



కొనుగోలు చేయడం జరుగుతుందని, దళారులకు ధాన్యం అమ్మితే ప్రభుత్వ విచ్చే 500 బోనస్ రాదని కమిటీ సభ్యులు గ్రామ రైతులకు తెలిపారు.

## నూతన రైస్ మిల్లును ప్రారంభించిన మంత్రి తుమ్మల...

**సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామ సమీపంలో పాకాలపాటి శ్రీనివాసరావు, పార్ట్నర్స్ నూతనంగా నిర్మించిన శ్రీ లక్షీ ్మనారాయణ స్వామి రైస్ ఇండస్ట్రీస్ ను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాది చెన్నారావు ,దొడ్డ శ్రీనివాసరావు, కమల్ భాష, కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.

## అడవి తల్లిని ఆస్వాదించిన మెజిస్ట్రేట్ సాయి శ్రీ దంపతులు

**- వీరభద్రుడికి, హస్తాల వీరన్నకు ప్రత్యేక పూజలు**

**- శ్రీనివాసరావు స్తూపం వద్ద నివాళులర్పించిన అధికారులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు లో ఉన్న అడవి టూరిజంగా మారి వివిధ రాష్ట్రాల వారు తో పాటు పలుమార్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించగా ఆదివారం జిల్లా 1 వ ఎడిషనల్ జుడిషల్‌ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి సాయి శ్రీ దంపతులు ఆహ్లాదకరమైన అడవి తల్లి అందాలను. కనిగిరి గుట్టలను ఆస్వాదించినారు.చంద్రుగొండ ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య తన సిబ్బందితో మెజిస్ట్రేట్ కుగట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసి ఇప్పు డిప్పుడే.... బుడిబుడి అడుగులు వేస్తూ టూరిజంగా మారిన కనిగిరి గుట్టనుమెజిస్ట్రేట్ దంపతులు కాలినడకన కలియతిరిగి ప్రకృతి అందాలను మెజిస్ట్రేట్ దంపతులు ఆస్వాదించినారు.గుట్టపై జల పాతన్నీ మరియు గుట్టపై వేచి ఉన్న వీరభద్రుడుని స్వామిని దర్శించుకునికుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినారు గుట్టపై పురాతన కట్టడాల వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు అడవి అందాలను ఆస్వాదిస్తూ వారి సెల్ఫోన్లో బంధించు



కున్నారు.అనంతరం గుట్ట క్రింద అస్తాల వీరన్న ను సైతం దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించినారు అనంతరం గుత్తి కోయ గ్రామాన్ని సందర్శించినారు ప్రక్కనే ఉన్న దివంగత ఎఫ్ ఆర్ ఓ చలమల శ్రీనివాసరావు శృతి వనం చేరుకుని స్తూపం వద్ద నివాళులు అర్పించినారు .శ్రీనివాసరావు జ్ఞాపకార్థకంగా ఏర్పాటుచేసిన శృతి వనాన్ని మెజిస్ట్రేట్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసినారు ఫారెస్ట్ అధికారులు పనితీరు శభాష్ అంటూ సంతోషం వ్యక్తం చేసినారు అటవి ఆక్రమణకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు అందుకుగాను నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలోని ఫారెస్ట్ మహిళ సిబ్బంది తోపాటు సెక్షన్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మర్లు ఆర్థికంగా బలపడాలి...

**- ఐకమత్యమే మహాబలం...**

**- కార్తీక వన సమారాధనలో ఏపీ శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఐలాపురం రాజా..**

**సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం కాకర్లపల్లి సమీపంలో సూర్య చందర్రావు తోటలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన కుమ్మర శాలివాహన వన సమారాధన మహోత్సవ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. కుమ్మర శాలివాహన ప్రజాపతి ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వన సమారాధన కార్యక్రమం ప్రారంభం ముందు సత్తుపల్లి రింగ్ సెంటర్ నుంచి ప్రధాన రహదారుల మీదగా కాకర్లపల్లి గ్రామం మీద నుండి వన సమారాధన ఏర్పాటు చేసిన తోట వరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన శాలువాహనులు మోటార్ సైకిల్లలో, కార్లలో పెద్ద ఎత్తున జై శాలివాహన, కుమర్ల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాల తోర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిహెచ్ వెంకట అప్పారావు ( ప్రభంజన్) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. శాలివాహనులు కుండలు చేయటానికి మట్టి, కాల్చటానికి పుల్లలు కోసం అనుమతులు కోసం ఆనాడు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ద్వారా జీవో తెప్పించటం జరిగిందని ఏపీ శాలివాహనుల సంఘం ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఐలాపురం రాజా అన్నారు. కుమ్మర్లు ఆర్థికంగా బలపడినప్పుడే రాజకీయంగా ఎదుగుతారని, కుమ్మర్లు అంతా ఐకమత్యంగా ఉండాలని ఐకమత్యమే మహాబలమని రాజా అన్నారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మన కులస్తులంటే అమితమైన ప్రేమాభిమానాలు నేటికీ చూపిస్తారని, అలాగే తమ కుటుంబం మన కులస్తులకు తమ శక్తి మేరకు సేవలు అందిస్తూ వస్తున్నామని ఈ సందర్భంగా రాజా గుర్తు చేశారు. నేటి సమాజంలో కులతత్వాల్ని అగ్రకులాలు పెంచి పోషిస్తున్నాయని, 70 శాతం బీసీలు ఉన్నప్పటికీ పాలకవర్గాలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు గంగాధర వీరయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. రాయితీలపై ఆధారపడకుండా, కులవృత్తులలో మార్పులు రావాలని పిల్లలను ఉన్నత చదువులు చదివించి తద్వారా ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా వారు శాలివాహన తల్లిదండ్రులను కోరారు. ఏపీ శాలివాహన సంఘం ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఐలాపురం రాజాను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శాలివాహన ప్రముఖులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు శాలివాహన ప్రముఖులను వేదిక మీద శాలువాలతో నిర్వహణ కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల సుబ్బారావు ఖమ్మం తాసిల్దార్ దొడ్డువరపు సైదులు న్యాయవాది పాలే వెల్లి వెంకటేశ్వర్లు, వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆచంట వరప్రసాద్, ఖమ్మం బిసి జే ఎస్సీ మహిళా అధ్యక్షురాలు కొలిసేలం గీత, చెవి ముక్కు దంత వైద్యులు సోమనపల్లి ఉమామహేశ్వరరావు సోమనపల్లి ఉదయ్ కిరణ్ కుమార్, పాటిబండ్ల రామకృష్ణ, లింగమూర్తి, బాడిస మల్లికార్జునరావు, ఎల్ఐసి శంకర్రావు, దండు ఆదినారాయణ, సత్తుపల్లి, ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి వచ్చిన శాలివాహన సంఘం నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.



# ఆర్యవైశ్యుల వనసమారాధన అదుర్స్..

**సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న 100 జంటలు.**

**. అలరించిన ఉసిరిచెట్టు పూజలు**

**సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళలు**

*కూసుమంచి, నవంబర్ 16 (ప్రభాతవార్త)*

కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం దగ్గర శర్మ మామిడితోటలో కార్తీక మాసం సందర్భంగా కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యుల వన సమారాధన ఘనంగా, కన్నుల పండువగ నిర్వహించారు. కూసుమంచి మండలకేంద్రం నుంచే కాక కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆర్యవైశ్య కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో వైభవోపేతంగా



కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య కుటుంబాలు పిల్లాపాపలతో, కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు. ఉదయం 8.00 గంటలకు గోపూజ, అనంతరం జరిగిన సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతంలో 100 మంది దంపతులు (జంటలు ) పాల్గొన్నారు. తదుపరి వనభోజనాలు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు దగ్గర ఉండి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుల పెద్దలు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల ఐక్యత నెలకుంటుందని, ఆధ్యాత్మిక, సామాజిక భావనలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం



అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, సెక్రటరీ ఓలేటి కోటేశ్వరరావు, కోశాధికారి దేవశెట్టి నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, అర్వపల్లి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, వర్తక సంఘం అధ్యక్షుడు చౌడవరపు కృష్ణారావు, ఆర్యవైశ్య కుల పెద్దలు శిరంగి వెంకటేశ్వర్లు, బోనగిరి రాజేంద్రప్రసాద్, అర్వపల్లి రామకృష్ణ, జనార్ధన్, బూర్లె వేలాద్రి, బోనగిరి నరసింహారావు, కూసుమంచి మండల ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నారు.

# మాదిరిపురం గుట్టల్లో అసాంఘిక కార్యకలాపాలు

## గుట్టల్లో గుట్టుగా వ్యభిచారం!?

*తిరుమలాయపాలెం,నవంబర్ 06(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని మాదిరిపురం రహదారిపై గుట్టుగా వ్యభిచారం సాగుతుంది. వాహనదారులు, అందులో ప్రధానంగా లారీ డ్రైవర్లలు, చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న యువతే లక్ష ంగా ఈ వ్యభిచారం సాగిస్తున్నారు.రెండు పోలీస్ స్టేషన్ల నడుమ కొంతకాలంగా ఈ చీకటి దందా కొనసాగుతూనే ఉన్నపటికీ నిఘా యంత్రాలకు మాత్రం ఈ దందా కానరావడం లేదు

.కూతవేటు దూరంలోనే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పోలీస్ స్టేషన్ తో పాటుగా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ మధ్యలో ఉన్న మాదిరిపురం గుట్టలో ఓ ముఠా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఖమ్మం,వరంగల్ జాతీయ రహదారి, నిత్యం వాహనాల రద్దీ ఉన్న రహదారి కావడంతో వచ్చే,పోయే వాహనాల డ్రైవర్లు,పరిసర ప్రాంతాల యువకులను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా సమాచారం.ప్రధానంగా లారీ డ్రైవర్లను ఎంచుకొని, చీకటిలో టార్చి లైటు వెలుగులతో ఆకర్షించి వారితో గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా దూర ప్రయాణాలు చేస్తున్న అంతరాష్ట్ర లారీ డ్రైవర్లు కోరికతో కాసేపు సేద తీరాలని వ్యభిచార మహిళల వద్దకు వెళ్లిన వారిని ముగ్గులో వేసుకుని సర్వం దోచుకుని జేబులు గుల్ల చేస్తున్నారు.అనంతరం వారు తేరుకునే లోపు ఎవరో వస్తున్నారంటూ హడావుడీ




చేసి భయపెట్టడంతో చేసేదేం లేక పరువు కోసం గమ్మున ఉండక తప్పడం లేదు.

**ఫిర్యాదుతో వ్యభిచారం స్థావరం మార్పు..!**

గతంలో మేకల తండా స్టేజీ సమీపంలోని రహదారి వారగా ఉన్న ఓ హోటల్ నిర్వాహకులు పలువురు మహిళలతో వ్యభిచారం నిర్వహించేవారని ఓ స్థానిక నాయకుడు ఫిర్యాదు చేయడంతో వ్యభిచార స్థావరాన్ని మాదిరిపురం గుట్టల్లోకి మార్చినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.మకాం మార్చి ముగ్గురు విటులు, ఆరుగురు మహిళల వ్యభిచారం పర్వం జోరుగా కొనసాగుతున్న తరుణంలో మరో చీకటి మాఫియా ఈ గుట్ట పై కన్నేసింది.రాత్రి వేళల్లో ఈ గుట్టను తవ్వుతూ భారీగా మట్టి రవాణా చేస్తూ లక్షల రూపాయలను దండుకోవడం మొదలుపెట్టారు.ఈ నేపథ్యంలో ఈ!!!వ్యభిచారం ఇలానే కొనసాగితే మట్టి మాఫియా దందా రట్టవుతుందని భావించి వ్యభిచార ముఠాను భయ బ్రాంతులకు గురి చేసి అక్కడి నుంచి తరిమేశారు.

కొంతకాలం మట్టి మాఫియా కూడా బందు కావడంతో కొందరు మహిళలు, హిజ్రాలతో కలిసి జట్టుగా ఏర్పడి బావలు సయ్యా అంటూ మళ్లీ వ్యభిచార కూపాన్ని మొదలుపెట్టారు.ఈ



వ్యభిచార స్థావరం పాత విటులకి తెలిసినప్పటికీ, కొత్తవారికి మాత్రం, కొత్త తరహాలో సంకేతాలు వస్తాయి. ఆ ప్రదేశంలో ఆగిన వ్యక్తులకు తలుక్కున ఒకలైటు వెలిగి పోతుంది. ఎక్కడిదా ఆ లైట్ ఫోకస్ అని చూసేసరికి మరొక్కసారి వెలుగుతుంది. మూడోసారి ఆ లైట్ ఫోకస్ తో పాటు బావా వస్తావా అని పిలుపు కూడా వినిపిస్తుంది.ఆ పిలుపుతో అక్కడ పిలిచేది వేదం సినిమాలో సరోజా పాత్రలో ఉన్న అనుష్కా అనుకుంటూ వెళ్తున్నారటా.కానీ తీర అక్కడికి వెళ్ళిన తరువాత తెలుస్తుంది, పిలిచేది సరోజా కాదు పక్కనే ఉన్న కర్పూరమని బాధితులు చెబుతున్నారు.

ఏది ఏమైనా గతంలో ఒక మహిళ అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే,అలాంటి ఘటనలు జరగకుండా ఉండాలన్న,యువత ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండాలన్న, హిజ్రాల చేతిలో వాహనాధారులు ముఖ్యంగా లారీ డ్రైవర్లు మోసపోకుండా ఉండాలంటే పోలీసులు నిఘాను పటిష్టం చేసి రాత్రి సమయాలలో పెట్రోలింగ్!!! చేస్తూ.. ఇలా వ్యభిచారం చేస్తున్న వారిపై, మరికొందరు మాఫియా పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# మహిళ హక్కులను కాలరాస్తున్న పాలకులు

*తిరుమలాయపాలెం, నవంబర్ 16(ప్రభాత వార్త)*

ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు ఆదివారం తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం కేశవపురం క్రాస్ రోడ్ అనూష గార్డెన్స్ లో జరిగాయి. సంఘం బిగిపిడికిలి జెండాను జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్షి ్మ ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమంలో మరణించిన మహిళ అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ, సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి వైద్యానికి



ప్రవేశపెట్టుతూ తరగతులు ప్రారంభించారు. ఈ తరగతులను ఉద్దేశించి సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు అనసూయ వందేమంగాలు, జాతీయోద్యమంలో మహిళా హక్కుల గురించి, మహిళలు ఎదురుకుంటున్న సమస్యలు, పాలకుల వెతిరేకం విదనాలు, గురించి మాట్లాడినారు.ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరకాల లక్ష ్మక్క వై. జానకి జిల్లా నాయకులు బింగి సుధా, కల్పన, కవిత, రేవతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు అంటగట్టారు.. న్యాయం చేయండి రైతులు వేడుకలు



*నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:*

తమకు నకిలీ విత్తనాలు అంటగట్టారని, న్యాయం చేయాలని బాధిత రైతులు వ్యవసాయాధికారులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కుక్క వీరమ్మ, కుక్క గురవయ్య, కుక్క చంద్రయ్యలు మొత్తం 15 ఎకరాలలో వరి సాగు చేశారు. వరి విత్తనాలను సూర్యాపేట జిల్లా, కోదాడ లోని ఓ దుకాణం వద్ద 21 విత్తన ఫ్యాకెట్లను కొనుగోలు చేశారు. దుబ్బు కట్టలేదు, వరి గింజ పూర్తిగా పాలు పోసుకోలేదు. ఎకరానికి కనీసం 10 బస్తాలు కూడ దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయం పై సంబంధిత డీలర్ ద్వారా కంపెనీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని సదరు రైతులు ఆరోపించారు. ఈ విషయం పై బాధిత రైతులు వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఏఈవో అవినాష్ ఆదివారం క్షేత్ర స్థాయిలో వరి పంటను పరిశీలించారు. నివేదికను అధికారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ తమకు కల్తీ విత్తనాలు అందించి మోసం చేశారని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.

*కూసుమంచి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :*



ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ ప్రభుత్వానికి సూచన చేశారు. ఆదివారం ఖమ్మం లో కుసుమంచి మండల 12వ మహాసభ మండల అధ్యక్షులు చిలకల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలను, బకాయిలను వెంటనే చెల్లించాలని, సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరం కులగనణ చేసిన సర్వే రెమ్యూనరేషన్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంవత్సరం కాలం దాటిన ఇంకా ఇవ్వలేదు, రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చిలకల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మండవ నర్సయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరాజు, నాగలక్షి ్మ, కోశాధికారిగా బాబురావు, ఆడి టర్గా శ్రీనివాసరావు, కార్యదర్శులుగా నరసింహారావు, వీరబాబు, జమీల్ పాషా, పంతు ఉపేంద్ర, జుబేదా బేగం, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఉపాధ్యాయ నేత కె.నారాయణ మరణం తీరని లోటు

*తిరుమలాయపాలెం, నవంబర్ 16 (ప్రభాత వార్త)*

ప్రగతిశీల ఉపాధ్యాయ నేత కె.నారాయణ మరణం యావత్ ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని టీఆర్టీఎఫ్ (తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్)రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు పేర్కొన్నారు. జీవితమంతా ఉపాధ్యాయుల సంక్షేమం,సమాన హక్కుల కోసం పోరాడిన సమానత్వ వాధి నారాయణ అని తెలిపారు.ఉపాధ్యాయులకు రావల్సిన బకాయిలు, చెల్లింపులు,పదోన్నతులు,హక్కులు అంశాలల్లో సంఘాలకు అతీతంగా ప్రభుత్వంతో కొట్లాడి, చర్చించి సాధించుకున్నాని గుర్తు చేశారు.ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ తదనంతరం న్యాయవాది వృత్తిని చేపట్టి పేదల పక్షాన నిలబడి,నిస్వార్ధంగా సేవలు అందించి తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు

# అమ్మో చలి..







**జిల్లా వ్యాప్తంగా విసిరుతున్న చలి పంజా..!**

**పడిపోయిన ఉష్ణోగ్రతలు..**

**గజగజలాడుతున్న వృద్ధులు..**

**చిన్నారులు..ఉదయం వేళలో**

**ఈదురు గాలులు..**

**ప్రభలనున్న సీజన్ వ్యాధులు..**

**జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు**

**ఏన్కూరు, ప్రభాతవార్త :**

శీతాకాలం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరిని చలి వణికిస్తుంది. ఓవైపు చలి పంజా వి సురుతుంటే..మరోవైపు సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయి. గత కొన్ని రోజుల నుంచి ఉష్ణోగ్రతలు పడిపోతూ..వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తెల్లవారుజామున పొగ మంచు కప్పేస్తుండగా..చీకటి పడితే చాలు..చలి తీవ్రత ఎక్కువ అవుతుంది. అయితే ఈసారి వాయు గుండాల ప్రభావం తో తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువగా చలి తీవ్రత ఉంటుందని వా తావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. చలి తీవ్రతతో సీజనల్ వ్యాధుల బారిన ప డకుండా ముందు జాగ్రత్త ..రక్షణ చర్యలు పాటించాలని వైద్యులు..అధికారులు సూ చిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగి జనజీవనం పై ప్రభావం చూపుతుంది. జిల్లావ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి..గతంలో ఎ ప్పుడు లేని విధముగా చలి పంజా విసురుతుంది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు ప డిపోతున్నాయి. గత నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతు న్నాయి. ఉదయం వేళలో ఈదురు గాలులు. మంచు కురుస్తుంది. దీంతో ప్రజలు గజ గజ వణుకుతున్నారు. తెల్లవారుజాము నుంచే దట్టమైన పొగ మంచు ఉండడంతో జనాలు రోడ్డు మీదకు రావడం లేదు. రాత్రి సమయములో చలిగాలులు వీస్తుండడ ముతో వీధులు వెలవెల బోతున్నాయి. చలిగాలులు వీస్తుండడంతో సాయంత్రం 6:0 0 గంటలు అయిందంటే చాలు బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. రాబోయే రెండు..మూడు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తక్కువగా నమోదయ్య అ వకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ సమతుల్యతతో ప్రజ లు వ్యాధుల బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా గుండె జ బ్బులు వంటి దీర్ఘ కాల పేషెంట్లు చలిలో బయటికి వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచి స్తున్నారు. ఉదయం వేళలో..పనులకు వెళ్లే రైతులు..రైతుకూలీల కు గాలిలో తేమ కారణంగా శ్వాస సంబంధమైన వ్యాధులు కూడాఎక్కువగానే న మోదు అవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా చేలల్లో పత్తి తీసే సీజన్ కావడంతో రైతు కూలీలు పనులకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు ఉన్నా యి. సాధారణంగా కూలీలు వ్యవసాయక్షేత్రాలకు ఉదయం 9:00 గంటలకు వెళ్లి..సా యంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తారు. తాజా పరిస్థితుల్లో పది..పదిన్నర గంటలు దాటితే తప్ప కూలీలు చేలకు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం..రాత్రి వేళలో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూడా చలి దెబ్బకు త మ ప్రయాణాలను పగటి వేళలకు మార్చుకుంటున్నారు. ఉదయం తొమ్మిది..పది దా టితే తప్ప కూరగాయ ల మార్కెట్లలో ప్రజలు కనిపించడం లేదు. దీంతో చిరు వ్యాపా రులు గిరాకీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిసెంబర్ నెలలో చలితీవ్రత ఎ క్కువగా కనిపిస్తుంది. ఈసారి నవంబర్ లోనే కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో ప్రజలు చలిమంటలతో గ్రామాలలో సేద తీరుతున్నారు.

**చలికాలం వ్యాధుల కాలం..**

చలికాలంలో ఎక్కువగా జలుబు..దగ్గు..నిమోనియా..ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యా ధులు..చర్మ సంబంధిత వ్యాధులతో పాటు..డయేరియా..చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రజలకు సంక్రమిస్తుంటాయి..చలికాలంలో సంక్రమించే రోగాలపట్ల ప్రజలు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలి..తెల్లవారుజామునే వివిధ పనుల నిమి త్తం బయటకు వెళ్లే వ్యాపారులు..ఉద్యోగులు విద్యార్థులు..చిన్నపిల్లలు..వృద్ధులు.. చలి తీవ్రతను తట్టుకునేందుకు అప్రమత్తంగా ఉండాలి..దగ్గు జలుబు గొంతునొప్పి.. కీళ్ల నొప్పులు..జ్వరం వంటి సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయి.. వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల పీల్చే గాలిలో..ఘాటైన వాసనలు..పొగ.. దుమ్ము ధూళితోపాటు పలు సూక్ష్మజీవులు శరీరంలోని ఊపిరితిత్తులకు చేరడం వ లన శ్వాస సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయి..చలితో చిన్నారులు..వృద్ధులు అ నారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా నిమోనియా..వైరల్ ఇన్ఫె క్షన్లు..డెంగ్యూ..చికెన్ గునియా వంటి విషజ్వరాలు సోకే అవకాశాలు ఎక్కువగా ఉం టాయి..ఉష్ణోగ్రత తగ్గడంతో చల్లదనానికి దోమలు పెరగడం వల్ల రోగాలు వ్యాప్తి చెం దుతాయి..చలికాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు నిల్వ ఉన్న ఆహార పదార్థమును తినడం వల్ల డయేరియా..ఆస్తమా..జలుబు..దగ్గు వంటి సీజనల్ వ్యా ధులు సంక్రమించే అవకాశం ఉంటుంది.

**జలుబు..దగ్గు..**

చలికాలంలో ఎక్కువగా జలుబు..దగ్గు బాధపెడుతుంటాయి. శరీరానికి ఎలాంటి రక్ష ణ లేకుండా చలిలో బయట తిరగడం..చన్నీటి నీటితో స్నానం చేయడం..కూల్ డ్రిం కులు..చల్లటి నీరు త్రాగడం వల్ల దగ్గు..జలుబు సంక్రమిస్తాయి. దగ్గు పలు రకాలుగా ఉంటుంది. పొడి దగ్గు..కఫంతో కూడిన దగ్గు ఎక్కువగా వస్తుంది. చిన్నపిల్లలపై చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. పిల్లలకు జలుబు దగ్గుతో నిమోనియా వచ్చే అవకాశా లు ఉంటాయి. దీంతో పిల్లలకు శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది.

**ఆస్తమా వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలి..**

ఆస్తమాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు శీతాకాలం కష్టకాలమనే చెప్పాలి. చలి తీవ్రత ఎక్కువ అయిన కొద్దీ ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతారు. వాతావరణ ములో ఒక్కసారిగా వచ్చిన మార్పులతో చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో ఈ వ్యాధి గ్రస్తులకు ముక్కు ద్వారా..ఊపిరి తీసుకోవడం ఎంతో కష్టంగా మారుతుంది. ఎక్కువ గా నోటి ద్వారా ఊపిరి తీసుకుంటూ కష్టపడుతుంటారు. అలా చేయడంవల్ల ఊపిరి తిత్తులకు పూర్తిస్థాయిలో గాలి అందకపోవడంతో ఆయాసం ఎక్కువ అవుతుంది. ఈ వ్యాధి ఎక్కువైతే నిమోనియా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**ఆస్తమా వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు..**

ఆస్తమా వ్యాధిగ్రస్తులు చలికాలంలో ఎక్కువగా బయట తినకూడదు..శరీరాన్ని పూ ర్తిగా కప్పేలా స్వెటర్లు..టోపీలు ధరించాలి. వైద్యుల సూచనల మేరకు మందులు వా డాలి..చన్నీటితో కాకుండా గోరువెచ్చ నీటితో స్నానం చేయాలి. వేడి చేసి చల్లార్చి నీ టిని తాగాలి..ఆస్తమాతో బాధపడుతున్న వారికి నెబ్యులైజేషన్..ఆక్సిజన్లను పెట్టడం ద్వారా ఆయాసం నుండి కాస్త ఉపశమనం పొందుతారు..రాత్రి పండుకునే సమయ ములో ఊపిరితిత్తులకు శ్వాస అందే విధంగా చూసుకోవాలి.

## భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**అర్హుల దరఖాస్తులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన చేయాలి**

**ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి**

**కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:**

భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ ) పి.శ్రీనివా స్ రెడ్డి రెవెన్యూ అధికారులను కోరారు. కామేపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆది వారం సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనామా, భూ భారతి, రెవెన్యూ



సదస్సుల దరఖాస్తులపై తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల, గ్రామ రెవె న్యూ అధికారులతో సమీక్షించారు. సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ భూ సమస్యలపై ఎంత మాత్రమూ నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. పెండింగ్ దరఖా స్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కోరారు. అనర్హుల దరఖా స్తులను స్క్రూటీన్లో తిరస్కరించాలని అన్నారు. అర్హుల దరఖాస్తులను క్షేత్రస్థా యిలో తప్పనిసరిగా పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ రెడ్డి, విజయభాస్కర్, జిపిఓలు, కార్యాల యం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని 11వ వార్డులో వెంగళరావు నగర్ కాలనీలో షేక్ సత్తాబి , 22వ వార్డు నేతాజీ రోడ్ లో పాండే సత్యవతి, ఈశ్వరరావు, 23వ వార్డు శ్రీనివాస టాకీస్ రోడ్లో కొవ్వూరు వెంకటేశ్వరావు విజయలక్ష్మి ్మ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మంత్రిపొంగలేటి శ్రీనివాస్ రెడ్డిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జాతీయబిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వారపు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్ పాష, దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి ్మ , నాగుల్ మీరా, పింగళి శామ్యూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.